



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


ఉగాది శుభాకాంక్షలు

## తెలుగు ప్రజలందరికీ



షడ్రుచుల సమ్మేళనం
పరవశింపచేసే
వసంతకాల
ఆగమనం
అన్నింటినీ మించిన
ఆనందం...


# ఉగాది శుభాకాంక్షలు



భావి జీవితంపై ఆశలు రేకెత్తించే
శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది పండుగ సందర్భంగా
తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు.
మీరు, మీ కుటుంబసభ్యులు
ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో
తులతూగాలని, మీ ఆశలు,
ఆకాంక్షలు తీరి, జీవన సాఫల్య ప్రయోజనాలు
సిద్ధించాలని కోరుకుంటున్నాను.
పేదరికం లేని సమసమాజ నిర్మాణం కోసం
మనం తలపెట్టిన పీ4తో పాటు వివిధ
సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను
అందరూ అందిపుచ్చుకుని పురోగమించాలి.
ఈ తెలుగు సంవత్సరాది వేళ
'స్వర్ణాంధ్ర విజన్ 2047' దిశగా
విజయవంతంగా ముందుకు సాగాలని,
ఈ నూతన సంవత్సరం
మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగు తేవాలని
మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

**నారా**
**చంద్రబాబునాయుడు**
ముఖ్యమంత్రివర్యులు




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





చైతన్యరథం పాఠకులకు ప్రేక్షకులు
పరాభవ నామ సంవత్సరం శుభాకాంక్షలు




# దివ్యాంగ శక్తితో ఆత్మగౌరవం



- సాయంతో పాటు ఖర్చులూ తగ్గిస్తున్నాం
- వారి సంక్షేమం ప్రజా ప్రభుత్వ సంకల్పం
- ఎన్టీఆర్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు
- పింఛన్‌ను పెంచి అమలు చేస్తున్నాం
- వారి కోసం ఇంకా మంచి పనులు చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం
- మంగళగిరి నుంచి పెనుమాక వరకూ జర్నీ
- అనంతరం నివాసంలో వారికి ఆత్మీయ విందు
- కార్యక్రమంలో పాల్గొన్న పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్
- కూటమి కలకాలం ఉండాలని దివ్యాంగుల హర్షం

- వివరాలు 2లో...

## టిడ్కో ఇల్లు రాకుంటే దరఖాస్తు సొమ్ము వాపస్

- 83,865 మందికి రూ.174 కోట్లు వెనక్కి ఇవ్వాలి
- త్వరలో 1,00,875 టిడ్కో ఇళ్లలో గృహప్రవేశం
- అన్ని పట్టణాల్లో ఇళ్లకు క్యూఆర్ కోడ్ డోర్ నెంబర్లు
- తాగునీరు కలుషితం కాకుండా స్మార్ట్ వాటర్ పైప్‌లైన్
- 123 యూఎల్బీల్లో వసతులకు 100 రోజుల ప్రణాళిక
- త్వరలోనే మరో 70 అన్న క్యాంటీన్ల ప్రారంభం
- కెనాల్ సిటీలుగా విజయవాడ-అమరావతి,
- బీచ్ సిటీగా విశాఖపట్నంను తీర్చిదిద్దాలి
- అమరావతితో త్వరితగతిన రోడ్లు కనెక్ట్ చేయాలి
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

6

## ఇక ఉద్యమంగా పీ4

- ఇప్పటివరకు 2.5 లక్షల పేదల్లో వెలుగులు
- అండగా నిలిచిన మార్గదర్శులకు అవార్డులు
- వసుధైక కుటుంబం నినాదంతో విస్తృత ప్రచారం
- ఏడాది పూర్తి సందర్భంగా కార్యక్రమాలు చేపట్టాలి
- 30న తిరుపతిలో రాష్ట్రస్థాయి కార్యక్రమం జరపాలి
- సమీక్షలో సీఎం చంద్రబాబు

4

### పోలవరం నిర్వాసితులను
## గుండెల్లో పెట్టుకుంటాం

- మీ త్యాగానికి ప్రతిఫలమే ప్రాజెక్టు
- వారంరోజుల్లో డయాఫ్రాం వాల్ పూర్తి
- నాటి తప్పులను సరిచేస్తూ ముందుకెళుతున్నాం
- వచ్చే ఏడాది ఉగాది తర్వాత జాతికి అంకితం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మూడోవిడత రూ.226 కోట్ల పరిహార ప్యాకేజీ

3





## కొండంత అండకు మనస్ఫూర్తిగా దీవెనలు

8

దివ్యాంగుల కోసం దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. మా గౌరవాన్ని మరింత పెంచారు. కూటమి ప్రభుత్వం కొనసాగాలని దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుతో కలిసి వారు బస్సులో ప్రయాణించి భావోద్వేగానికి గురయ్యారు. ఆ అరుదైన క్షణాన్ని ఫోన్‌లో భద్రపరుచు కున్నారు. దివ్యాంగులకు కొండంత అండగా మంచి చేస్తున్న సీఎం చంద్రబాబుకు మనస్ఫూర్తిగా దీవెనలు అందించారు. వయసును మరిచి రోడ్డుపై ఓ అమ్మమ్మ ఆనంద తాండవం ఈ కార్యక్రమంలో హైలైట్‌గా నిలిచింది. వెలకట్టలేని అభిమానం అంటే ఇదే కదా!

## దివ్యాంగుల గౌరవం పెంచేలా..

- అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- ఆత్మగౌరవాన్ని కాపాడటం మా బాధ్యత
- వారి సంక్షేమం ప్రజా ప్రభుత్వం సంకల్పం
- ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల
- దివ్యాంగ శక్తి లబ్ధిదారులతో మంత్రి లోకేష్
- ఆత్మీయ విందులో మాటామంతీ..కలిసి భోజనం

5







# 'దివ్యాంగ శక్తి'తో ఆత్మగౌరవం

- సాయంతో పాటు ఖర్చులూ తగ్గిస్తున్నాం
- ఎల్లప్పుడూ వారికి సంక్షేమాన్ని ఇచ్చేది మేమే
- ఎన్టీఆర్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు
- పింఛన్‌ను పెంచి అమలు చేస్తున్నాం
- వారి కోసం ఇంకా మంచి పనులు చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం
- మంగళగిరి నుంచి పెనుమాక వరకూ జర్నీ
- అనంతరం నివాసంలో వారికి ఆత్మీయ విందు
- కార్యక్రమంలో పాల్గొన్న పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్
- కూటమి కలకాలం ఉండాలని దివ్యాంగుల హర్షం





అమరావతి(చైతన్యరథం): దివ్యాంగుల శక్తిని ప్రపంచానికి చాటేలా ఆత్మస్థైర్యంతో పనిచేసేలా తమ ప్రభుత్వం ప్రోత్సహి స్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దివ్యాంగుల సాధికారతకు, వారి గౌరవాన్ని మరింత పెంచడానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. పథకం ప్రారంభం అనంతరం మంగళగిరి బస్టాండ్ నుంచి రాజధానిలోని పెనుమాక వరకు దివ్యాంగు లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యా ణ్, మంత్రి నారా లోకేష్ బస్సులో ప్రయాణించారు. సుమారు 11 కిలోమీటర్ల మేర జర్నీలో వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నా రు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలను వివరించారు. దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసిన అనంతరం ఉండవల్లి నివాసంలో దివ్యాంగ శక్తి పథకంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. వారితో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భోజనం చేశారు. ఈ పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్దఎత్తున తరలివచ్చారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించటంపై ముఖ్యమంత్రి చంద్రబా బుకు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు. తమ వెంట వచ్చే సహాయ కులకు ప్రయాణంలో 50 శాతం రాయితీ కల్పించటంపై హర్షం వ్యక్తం చేశారు.

### దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం నింపుతాం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత వేడుకగా జరుపుకోండి. అందరికీ ఉగాది శు భాకాంక్షలు. 21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. దివ్యాంగ శక్తి పథకం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోంది. నేను, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో కలిసి ప్రయాణించటం సంతృప్తిని ఇచ్చింది. దివ్యాంగులంటే విభి న్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగు లకు సహాయం చేశాం. దివ్యాంగులకు పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్ ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నాం. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. ఏటా పింఛన్ల కోసం రూ.33 వేలు ఖర్చు చేస్తున్నాం. ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. పనులకు, అవసరాలకు ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చు. నెలకు రూ.2 వేల దాకా ఆదా అయ్యే అవకాశం ఉంది. మొదటి నుంచి మేమే దివ్యాంగుల సంక్షేమానికి పనిచేస్తున్నాం. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని ఆలోచనలు చేస్తాం. ఎంత ఖర్చు చేస్తున్నామో చూడడం లేదు.. దివ్యాంగులకు గౌరవాన్ని ఏ మేరకు పెంచుతు న్నామనే అంశం పైనే దృష్టి సారించాం. కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమే. దివ్యాం గులకు అండగా నిలబడాలనే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. మహిళల కోసం తెచ్చిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దివ్యాంగ శక్తితో లక్షల మందికి మేలు జరుగుతుంది. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను అభినం దించారు.

### పేదల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమిది

దివ్యాంగులకు ఇంకా మేలు చేకూరుస్తాం... దానికి కొంచం సమయం పడుతుంది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత దివ్యాం గుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. రూ.500గా ఉన్న పింఛను 2014లో టీడీపీ వచ్చాక రూ.1500 చేశాం. 2018-19 మధ్య రూ.3000కు పెంచాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ పెన్షన్ను రూ.6000 చేశాం. దివ్యాంగులను ఆదుకునే అవకాశాన్ని భగవంతుడు అందించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేశాం. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలి.. పేదలను ఆదుకోవాలని ఆ ఎన్నికల్లో కలిశాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థులు గెలిచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాకుండా ఉంటే దివ్యాంగుల పింఛన్లు పెరిగేవి కాదు. దివ్యాంగ శక్తి పథకం వచ్చేది కాదు. స్కూటర్లు ఇచ్చినా ట్రై సైకిళ్లు అందించినా దివ్యాంగులను మిగతా వారికంటే ఎక్కువ ఆదరించాలి. దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లు అందించాం. వారికి మరింత మంచి చేస్తాం.. మంచి చేసిన వారిని గుర్తుంచు కోవాలి. జరిగిన మంచిని 10 పది మందికి చెప్పాలి. సుస్థిర ప్రభుత్వం ఉంటే అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుంది. ప్రతినెలా పేదల సేవలో కార్యక్రమం ద్వారా తెల్లవారుజామునే పింఛను ఇస్తున్నాం. అప్పులు చేసినా, కేంద్రం నుంచి నిధులు తెచ్చినా పేదల సంక్షేమం కోసమే. పట్టుదలకు దివ్యాంగులు మారుపేరు. కఠోర శ్రమతో సాధించే వరకు నిద్రపోరు. దివ్యాంగులకు క్రీడ లు కూడా నిర్వహించాం...రాష్ట్రంలో ముందుకు వచ్చిన దివ్యాం గులకు శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వెళ్లేలా చేస్తాం. గత ప్రభుత్వం చాలా తప్పులు చేసింది. దివ్యాంగుల పేరుతో బాగున్న వారు కూడా పింఛన్లు, ఉద్యోగాలు పొందారు. ఇది చాలా నీచం బాధాకరమని ముఖ్యమంత్రి చెప్పారు.

### మంచి ప్రభుత్వం కొనసాగాలి: దివ్యాంగులు

సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆత్మీయ విందుకు హాజరైన పలువురు దివ్యాంగులు తమ అభిప్రాయాలను... తమ భావాల ను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో పంచుకున్నా రు. కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఇలాగే కలిసి ఉండాలని... ప్రభుత్వం కొనసాగాలని కోరుకున్నారు. మంచి ప్రభుత్వం కొనసాగితే... తమకు సంక్షేమ పథకాలు ఇలాగే అందుతూ ఉంటాయని చెప్పారు. దివ్యాంగులుగా పుట్టినందుకు బాధగా ఉన్నా...ప్రభుత్వం తమను చూసుకుంటున్న విధానంతో సంతోషంగా ఉందన్నారు. తమను క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తు న్నారని...గత ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని పలువురు దివ్యాంగులు అభిప్రాయపడ్డారు. దివ్యాంగుల ముసుగులో కొందరు పింఛన్లు పొందుతున్నారని.. పింఛన్ల వెరిఫికేషన్ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అన్ని అవయవాలు సవ్యం గా ఉన్నారు కూడా దివ్యాంగులమని తప్పుడు సర్టిఫికెట్లు తెచ్చు కుని ప్రభుత్వ కోటాలో ఉద్యోగాలు పొందుతున్నారని... అలాం టి వారిని గుర్తించేలా వెరిఫికేషన్ చేయాలని సీఎంకు కొందరు దివ్యాంగులు విజ్ఞప్తి చేశారు.

### ఈ పథకం కోసం ఏటా రూ.207 కోట్లు

ఈ పథకం ద్వారా ఆర్టీసీలోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. మొత్తం గా 21 కేటగిరీల బస్సుల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పి స్తూ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. దివ్యాంగుల వెంట వచ్చే సహాయకులతో కలిపి మొత్తంగా 12.76 లక్షల మంది లబ్ధిదా రులకు ప్రయోజనం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి వచ్చింది. ఈ పథకం కోసం ఏటా రూ.207 కోట్ల రూపాయల ప్రజా ప్రభుత్వం ఖర్చు పెట్టనుంది. దివ్యాం గుల శక్తి పథకానికి సంబంధించిన ఈ నిధులను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది.

చైతన్యరథం



# పోలవరం నిర్వాసితులను గుండెల్లో పెట్టుకుంటాం

- ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు
- మీ త్యాగానికి ప్రతిఫలమే ప్రాజెక్టు
- వారంరోజుల్లో డయాఫ్రాం వాల్ పూర్తి
- గత పాలకుల నిర్వాకంతో ఏళ్ల తరబడి ఆలస్యం
- నాటి తప్పులను సరిచేస్తూ ముందుకెళుతున్నాం
- వచ్చే ఏడాది ఉగాది తర్వాత జాతికి అంకితం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మూడోవిడత రూ.226 కోట్ల పరిహార ప్యాకేజీ
- నిర్వాసితుల్లో భావోద్వేగం, హర్షాతిరేకాలు



అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు కోసం భూమిని, ఇళ్లను త్యాగం చేశారు..వారి త్యాగఫలితంగానే ప్రాజెక్టు సాకారం అవుతోంది..నిర్వాసితులను గుండెల్లో పెట్టుకుంటామని ముఖ్యమం త్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. క్యాంపు కార్యాలయంలో బుధ వారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశమయ్యారు. భూసేకరణ పునరావాస, పరిహార ప్యాకేజీ కింద మూడో విడతలో రూ.226.61 కోట్ల చెక్కును నిర్వాసితులకు అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని మూడో విడతగా నిర్వాసితుల ఖాతాలకు ఈ మొత్తాన్ని జమ చేస్తున్నట్లు ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని అది పూర్తి కావటంతో పాటు నదుల అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగు తుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంగా వల్ల డయాఫ్రాం వాల్ దెబ్బతిందని.. నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడు తున్నామని స్పష్టం చేశారు. వారంరోజుల్లో డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి అవుతుందని, ప్రాజెక్టులో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయన్నారు. 21 నెలల్లో ప్రాజెక్టు పనులు ముమ్మరం చేశామని వివరించారు. వచ్చే ఏడాది ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని.. రాష్ట్ర ప్రజలం దరి కల సాకారం అవుతుందని పేర్కొన్నారు. గత పాలకులు నిర్వా సితులను పట్టించుకోలేదని... వరద నీటిలో ప్రజలు మునిగిపో తున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం నాటి సంగతులను గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టును, నిర్వాసితులను దృష్టిలో ఉంచుకునే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోందని అన్నారు.

## 21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం చెల్లింపు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాజెక్టు నిర్వాసితులకు వేగంగా చెల్లింపులు చేశామని వివరించారు. 2025 జనవరిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మొద టి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చాం. గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లను నిర్వాసితుల ఖాతా ల్లో జమ చేశాం. ఇప్పుడు మూడో విడతగా ఉగాదిని పురస్కరిం చుకుని నిర్వాసితులకు రూ.226.6 కోట్లను చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. మొత్తంగా 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లను చెల్లించామని తెలిపారు. రెండు దశల్లో జరిగే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తొలి దశలో 38,068 మంది నిర్వాసితులను తరలించేందుకు చర్యలు చేపట్టాం. 75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయి. ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయి. 2022లో గుర్తించిన 17,114 మంది నిర్వాసితులకు కాలనీలను నిర్మించి తరలించేలా చర్యలు చేపడుతున్నాం. 2027 ఏప్రిల్ కల్లా కాలనీలు పూర్తి చేసి పునరావాసం కల్పించేలా సంకల్పించామని వివరించారు. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తు న్నామని.. ఇంటి జాగా కోసం ఇచ్చే మొత్తాన్ని రూ.2 లక్షలకు పెంచామని తెలిపారు. గత పాలనలో జరిగిన తప్పులను సరిదిద్ది నిర్వాసితులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నా మని తెలిపారు. పునరావాస, పరిహారాన్ని పారదర్శకంగా నిర్వాసి తులకు చెల్లిస్తున్నామని చెప్పారు. మూడో మారు గోదావరి పుష్కరా లు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని.. పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని స్పష్టం చేశారు

## గత పాలకులు అహంకార ధోరణితో వ్యవహరించారు

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టు 6–7 ఏళ్ల పాటు ఆలస్యం అయిందని నిర్వాసితులకు వివరించారు. కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మార్చకుండా ఉంటే ప్రాజెక్టు పూర్తి అయిపోయేది. నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం జరిగి ఉండేది. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే కంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంతా ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. నిర్వాసితులు అంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరిం చారని సీఎం ఆక్షేపించారు. పోలవరం నిర్వాసితుల పట్ల తమ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉంది. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లోనూ శిక్షణ ఇస్తామని వివరించారు. నిర్వాసితుల నుంచి వచ్చే అభినందనలను ప్రజాప్రతినిధులుగా తమకు, అధికా రులకు గౌరవంగా భావిస్తామని తెలిపారు.

## పరిహారం చెల్లింపులతో నిర్వాసితుల్లో భావోద్వేగం

గడచిన 21 నెలలుగా కూటమి ప్రభుత్వం తమ ఆవేదనను గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద డబ్బులు జమ చేస్తోందని నిర్వాసితులు ముఖ్యమంత్రికి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులు హర్షాతిరేకాల మధ్య తమ అభిప్రాయాలను సీఎం ముందు వెలిబుచ్చారు. గత పాలనలో తమకు న్యాయం జరగలేదని.. కూటమి అధికారంలోకి వచ్చాకే పునరావాస, పరిహార ప్యాకేజీ నిధులు తమ ఖాతాల్లోకి వచ్చాయని.. వీటితో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకుంటున్నామని వివరించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కలకాలం పాలన సాగించాలని నిర్వాసిత మహిళలు భావో ద్వేగంతో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ జి.సాయిప్రసాద్, ఆర్ అండ్ ఆర్ అధికారులు హాజరయ్యారు.





# మంచి జరగాలంటే మంచి పాలకులే ఉండాలి

- దివ్యాంగ శక్తి పథకంతో ఆర్థిక వెసులుబాటు
- సీఎం చంద్రబాబు నాయుడు
- దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం
- ఆర్టీసీ బస్సులో వారితో కలిసి ప్రయాణం
- అందులోనే ప్రయాణించిన పవన్, లోకేష్
- మీరే కొనసాగాలని దివ్యాంగుల భావోద్వేగం

అమరావతి(చైతన్యరథం): మంచి జరగాలంటే మంచి వ్యక్తు లు, మంచి పార్టీ అధికారంలో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబా బు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం కార్యక్ర మాలు, చేస్తున్న అభివృద్ధి గురించి దివ్యాంగులు ప్రజలకు తెలి యజేయాలని, మరింత చైతన్యం తీసుకురావాలని కోరారు. దివ్యాంగ శక్తి పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో కలిసి మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి పల్లె వెలుగు బస్సులో మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకూ ప్రయాణించారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ఉచిత టికెట్‌ను సీఎం అందించారు. ఈ సందర్భంగా వారితో కాసేపు సంభాషిం చారు. వారి కష్ట సుఖాలు... కుటుంబ నేపథ్యం వంటివి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ రూ.500 ఉండే పింఛన్‌ను 2014లో తాను అధికారంలోకి వచ్చాక రూ.1500 చేశా.. ఆ తర్వాత రూ.3000లకు పెంచామ ని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఒకేసారి రూ.6000కు పెంచాం. గతంలో దివ్యాంగులకు చేయూత కార్యక్ర మం ద్వారా పరికరాలు అందించాం..మీలో మనోధైర్యం రావాలనే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

### దివ్యాంగ శక్తి పథకంతో ఆర్థికంగా ఉపయోగం

దివ్యాంగులకు చేయూతనిస్తే సమాజంలో అందరితో సమానం గా ముందుకు వెళతారు. 'సంక్షేమ పథకాలు అర్హులందరికీ ఇస్తున్నాం. అందులో దివ్యాంగులకూ కొంత ఎక్కువగా ఇస్తున్నా మంటే.. మీలో ఆత్మ విశ్వాసం కలిగించడం కోసమే. దివ్యాంగుల పెన్షన్‌ను 12 ఏళ్లలో 12 రెట్లు పెంచాను. దివ్యాంగ శక్తి పథకం మీకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. మీలో మనోధైర్యం రావాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ ఛార్జీల రూపంలో తమకు ఖర్చు అయ్యే రూ.1500 వరకూ తమకు మిగులుబాటు అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

### దివ్యాంగుల భావోద్వేగం

తమకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్న మేలుపై సీఎంతో పలువురు దివ్యాంగులు పంచుకున్నారు. మంగళ గిరికి చెందిన ఓ దివ్యాంగుడు మాట్లాడుతూ తనకు కీళ్లవాతం రావడంతో వెన్నుపూస దెబ్బతిందని.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3 లక్షలు అందించడంతో ఆపరేషన్ విజయవంతంగా చేయించుకున్నానని తెలిపారు. మరో దివ్యాంగుడు మాట్లాడుతూ తమ దంపతులిద్దరికీ దివ్యాంగుల పింఛను వస్తోందని, గతంలో వేరే ఊరు వెళ్లాలంటే బస్ ఛార్జీలకు రూ.1500 వరకూ ఖర్చయ్యే దని, ఇప్పుడు అవి మిగులుతున్నాయని తెలిపారు. స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చారని, క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తున్నారని మరో దివ్యాంగుడు వివరించారు. మా కోసం మీరు చేస్తున్న సాయానికి మాటలు రావడం లేదు అంటూ భావోద్వేగానికి గురయ్యారు. మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వం ఉండాలని దివ్యాంగులు ఆకాంక్షించారు.







# ఇక ఉద్యమంగా పీ4

- ఇప్పటివరకు 2.5 లక్షల పేదల్లో వెలుగులు
- అండగా నిలిచిన మార్గదర్శులకు అవార్డులు
- వసుధైక కుటుంబం నినాదంతో విస్తృత ప్రచారం
- ఏడాది పూర్తి సందర్భంగా కార్యక్రమాలు చేపట్టాలి
- 30న తిరుపతిలో రాష్ట్రస్థాయి కార్యక్రమం జరపాలి
- సమీక్షలో సీఎం చంద్రబాబునాయుడు



అమరావతి(చైతన్యరథం): ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4ను కార్యక్రమంలా కాకుండా ఉద్యమస్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమం త్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని పేదలకు చేయూత ఇచ్చేలా చేపట్టిన ఈ విశిష్ట కార్యక్రమానికి మార్చి 30 నాటికి ఏడాది పూర్తి కావొస్తుండటంతో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని సీఎం సూచిం చారు. తొలి ఏడాదిలో ఇప్పటివరకూ 2.5 లక్షల మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపామని, బంగారు కుటుంబాలకు చేయూ తను ఇవ్వటంలో ఆదర్శంగా నిలిచిన మార్గదర్శులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో దీనిపై ప్రణాళికా విభాగం అధికారులతో ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి లో మార్చి 30 తేదీన పీ4 పై ఆయా జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 30వ తేదీన తిరుపతిలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని చేపట్టేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రస్థాయిలో ఆదర్శ మార్గదర్శి, జ్ఞాన మార్గదర్శి, సామాజిక సహ కార మార్గదర్శి పేరిట అవార్డులు ఇవ్వనున్నారు. జిల్లా స్థాయిలో విశిష్ట మార్గదర్శి పేరిట ఒక అవార్డు, మరో ముగ్గురి కి ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నారు. నియోజకవర్గ స్థాయిలో ముగ్గురు మార్గద ర్శులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నారు.

జిల్లా స్థాయిలో జరిగే పీ4 తొలి ఏడాది కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు, నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించేలా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో మిగతా వారికి స్ఫూర్తిని నింపేలా బంగారు కుటుం బాలు, వారికి చేయూత ఇచ్చిన మార్గదర్శులకు సంబంధించిన ప్రచార చిత్రాలను కూడా సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. వసుధైక కుటుంబం అనే థీమ్‌తో గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే నినాదంతో విస్తృత ప్రచారం జరగాలన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికీ మెరుగైన జీవన ప్రమాణాలు, భవిష్యత్తును అందించేలా చేపడుతున్న విశిష్ట ఉద్యమంగా పీ4 నిలిచిపోవా లని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# దివ్యాంగుల గౌరవం పెంచేలా

## అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

- ఆత్మగౌరవాన్ని కాపాడటం మా బాధ్యత
- వారి సంక్షేమం ప్రజా ప్రభుత్వం సంకల్పం
- ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల
- ప్రైవేటులో పెట్టుబడులతో పెద్దఎత్తున ఉద్యోగాలు
- దివ్యాంగ శక్తి లబ్ధిదారులతో మంత్రి నారా లోకేష్
- ఆత్మీయ విందులో మాటామంతీ.. కలిసి భోజనం







అమరావతి (చైతన్యరథం): దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్‌స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో దివ్యాంగ శక్తి పథకం లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేష్.. తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశీం బి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు. దివ్యాంగుల గౌరవం పెంచాలి. .వారిలో పట్టుదల ఎక్కువ..అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చు. దివ్యాంగుల ఆత్మ గౌరవం ముఖ్యం. సమాజంలో కూడా మహిళలను కించప రిచే పదాలను అందరూ విడనాడాలి. అందుకోసం పోరాడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

### ఇక ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్

కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ క్యాలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడు దల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రా నికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీ లను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

### అమెరికా వెళ్లడం నా లైఫ్‌లో బెస్ట్ డెసిషన్

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరు తోంది. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం నా లైఫ్‌లో బెస్ట్ డెసిషన్. నా సొంత కాళ్లపై నిలబడగలిగాను. దాదాపు 8 ఏళ్లు నేను యూఎస్‌లో ఉన్నా. చదువుతో పాటు ఉద్యోగం చేశాను. ఎంతో అవగాహన వచ్చింది. అనంత రం దివ్యాంగుల యోగక్షేమాలు, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాలా అండగా ఉంటామని లోకేష్ హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫొటోలు దిగారు.









# టిడ్కో ఇల్లు రాకుంటే దరఖాస్తు సొమ్ము వాపస్



- 83,865 మందికి రూ.174 కోట్లు వెనక్కి ఇవ్వాలి
- త్వరలో 1,00,875 టిడ్కో ఇళ్లలో గృహప్రవేశం
- అన్ని పట్టణాల్లో ఇళ్లకు క్యూఆర్ కోడ్ డోర్ నెంబర్లు
- తాగునీరు కలుషితం కాకుండా స్మార్ట్ వాటర్ పైప్‌లైన్
- 123 యూఎల్బీల్లో వసతులకు 100 రోజుల ప్రణాళిక
- త్వరలోనే మరో 70 అన్న క్యాంటీన్ల ప్రారంభం
- కెనాల్ సిటీలుగా విజయవాడ-అమరావతి,
- బీచ్ సిటీగా విశాఖపట్నంను తీర్చిదిద్దాలి
- అమరావతితో త్వరితగతిన రోడ్లు కనెక్ట్ చేయాలి
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లకు డబ్బులు చెల్లించి ప్లాట్ కేటాయింపులు జరగని వారికి వాళ్ల దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 83,865 మంది దరఖాస్తుదారులకు రూ.174 కోట్లు వెనక్కి ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో నిర్మాణం పూర్తైన 1,00,875 టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్దిదారులకు అందించి, గృహప్రవేశాలు చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించా రు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో పట్టణాభివృద్ధి శాఖపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 123 యూఎల్బీల్లో ప్రతి ఇంటికి క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ డోర్ నెంబర్లు త్వరితగతిన కేటాయించా లని సీఎం చెప్పారు. ఆస్తి పన్ను నుంచి మొదలుకుని అన్ని వివరా లు క్యూఆర్ కోడ్‌తో లింక్ చేయాలన్నారు. భారత్ బిల్, మన మిత్రతో అనుసంధానించాలని చెప్పారు. అలాగే ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా వాటర్ క్వాలిటీ మోనిటరింగ్ ఎప్పటికప్పుడు జరగాలని, దీనికి స్మార్ట్ వాటర్ పైపులైన్ గ్రిడ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల్లో మౌలికవసతులు, ఇతర మరమ్మ తులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేయాలని తెలిపారు. పండ్లు, పాలు, కూరగాయలు అమ్మేవాళ్ల వివరాలు రిజిస్టర్ చేయా లని సూచించారు.

**17 లక్షలు దాటిన పురమిత్ర రిజిస్ట్రేషన్లు**

మరోవైపు పురమిత్ర యాప్‌ను రాష్ట్రంలో 17 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీని ద్వారా అన్ని మున్సిపల్ సేవలు పొందగలుగుతున్నారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ యాప్ ద్వారా 92 వేల గ్రీవెన్స్‌లు రాగా, వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పురమిత్ర యాప్ ద్వారా అందుతున్న ఫిర్యాదు లను బట్టి,ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాన్ని హాట్ స్పాట్‌గా గుర్తించి స్థానిక అధికారులు అక్కడ పర్యటించి సమస్యలు పరిష్క రించేలా చూడాలని సూచించారు. ప్రజాభిప్రాయం తెలుసుకోవడం తో పాటు, అధికారులు తమ పనితీరు మెరుగుపరుచుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. సీసీ కెమెరా విజువల్స్, డ్రోన్ షాట్స్, శాటిలైట్ మ్యాప్స్ వంటి విషయాల్లో డేటా ఇంటిగ్రేషన్ జరగల న్నారు. అన్ని మున్సిపాలిటీల్లో మున్సిపల్ బాండ్స్ జారీతో పాటు, అర్బన్ అథారిటీ ఏర్పాటుపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణా లు, నగరాల్లో 484 కి.మీ మేర రహదారులు అభివృద్ధి చేయాల్సి ఉండగా... వాటిలో ముందుగా రాజమండ్రి, విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, తిరుపతిలో చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో 123 యూఎల్బీలు ఉంటే 100 చోట్ల మాత్రమే గతంలో ఎన్నికలు జరిగాయి. ఇందులో 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు ఉన్నాయి. మరో 4 కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగలేదని తెలిపారు. ఈ మార్చి 17 నాటికి 86 యూఎల్బీల్లో పాలక సంస్థల కాలపరిమితి ముగిసిం దని వివరించారు. గోదావరి పుష్కరాల దృష్ట్యా రాజమండ్రి, కొవ్వూరు, నిడదవోలును కలుపుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు చేపట్టాలని పేర్కొన్నారు. స్వర్ణముఖి, కపిల తీర్థం జల వనరులతో తిరుపతిలో సమర్థ నీటి నిర్వహణ జరగాలని సూచించారు. విజయవాడ-అమరావతి కెనాల్ సిటీలుగా, విశాఖ బీచ్ సిటీగా తీర్చిదిద్దాలని చెప్పారు.

**112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపు**

మున్సిపల్ షాపు అద్దెలు ప్రస్తుతం 3 ఏళ్లకు ఒకేసారి 33 శాతం పెంచడానికి బదులుగా ప్రతీ ఏటా తక్కువ శాతం మాత్రమే పెరిగేలా కొత్త విధానం తీసుకురావాలని తెలిపారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతం రూ.15,893 కోట్ల విలువైన మొత్తం 622 మౌలిక వసతుల ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2024 నుంచి ఇప్పటివరకు పట్టణాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తకు గాను.. 112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాం. జూన్ కల్లా పూర్తి స్థాయిలో తొలగింపు జరుగుతుందని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల్లో విలీనమైన గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు వంటి సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సీఎం ఆదేశం చారు. కేంద్రం ఇచ్చే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అధికారుల పని తీరుకు నిదర్శనంగా నిలుస్తాయని ప్రశంసించారు.

**అన్నక్యాంటీన్లకు ఏడాదికి రూ.167 కోట్ల వ్యయం**

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మరో 70 అన్న క్యాంటీన్లను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. అన్న క్యాంటిన్లను సూపర్ సక్సెస్ చేసేందుకు రాజస్థాన్‌లోని అన్నపూర్ణ రసోయి, తమిళనాడులోని అమ్మ క్యాంటీ న్లు అధ్యయనం చేయాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 204 అన్న క్యాంటీన్లకు ఏడాదికి రూ.167 కోట్లు వ్యయం అవు తోందని అధికారులు తెలిపారు. అయితే అన్న క్యాంటీన్లను కార్పొరేట్ సంస్థలు, దాతల సాయంతో నడిపించేలా పటిష్టం చేయాలని సీఎం సూచించారు.

**అమరావతిలో వాయు కాలుష్యం నియంత్రణకు చర్యలు**

మరోవైపు అమరావతి పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. 72 కి.మీ మేర పవర్ డక్ట్ ద్వారా అమరావతికి విద్యుత్ సరఫరా చేసే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అమరావతిలో గాలి నాణ్యత పెరిగేలా చూడాలన్నారు. పెద్దఎత్తున నిర్మాణం పనులు జరుగుతున్నందున స్ప్రింక్లర్ల వినియోగం ద్వారా దుమ్ము, ధూళిని కట్టడి చేయాల న్నారు. రాజధానిలో టిప్పర్లు ఓవర్ లోడ్‌తో వెళ్లకుండా తప్పనిసరిగా కవర్లు కప్పేలా రవాణా జరగాలని సూచించారు. రాజధానిలోని అన్ని రోడ్లలో టిప్పర్లు తిరగకుండా కొన్ని నిర్దేశం చిన మార్గాల్లోనే వాటిని అనుమతించాలన్నారు. అమరావతిలో నిర్మించ తలపెట్టిన కన్వెన్షన్ సెంటర్ గురించి సీఎం చర్చించా రు. అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్లు సిద్ధమయ్యాయని అధికా రులు తెలపగా, నెలాఖరులో వాటిని పరిశీలిస్తానని సీఎం చెప్పా రు. విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, రైతు బజార్లు, హోటళ్లు వంటివి రాజధానికి ఏకకాలంలో రావాలి. రాజధాని అమరావతి రహదారులను విజయవాడ, మంగళగిరి, తాడేపల్లితో త్వరితగ తిన కనెక్ట్ చేయాలని సూచించారు. సమీక్షలో చివరిగా టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టరేట్ రూపొందించిన ప్రజాహిత ప్రణాళిక పుస్తకాన్ని ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సమీక్షలో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, సీడీఎంఏ డైరెక్టర్ సంపత్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా రామ్మూర్తినాయుడు జయంతి

- నారావారిపల్లె స్మృతివనంలో నివాళి
- పాల్గొన్న కుటుంబసభ్యులు, నాయకులు
- రక్తదానం చేసిన అభిమానులు




చిత్తూరు(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, కీర్తిశేషులు నారా రామ్మూర్తినాయుడు 74వ జయంతి వేడుకలు బుధవారం నారావారిపల్లెలో అభిమానులు, రాజకీయ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్మృతివనం దగ్గర కుమారులు నారా రోహిత్, నారా గిరీష్, సతీమణి ఇందిరాదేవి, శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు, ప్రముఖ నిర్మాణ అట్లూరి నారాయణరా వు, చిత్తూరు జిల్లా టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 100 మందికి పైనే అభిమా నులు రక్తదానం చేశారు.

## భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలం

*సోదరుడు రామ్మూర్తినాయుడు జయంతి - సీఎం చంద్రబాబునాయుడు నివాళి*



అమరావతి(చైతన్యరథం): సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు 74వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రకటనలో నివాళులర్పించారు. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల్లో ఎంతోమంది అభిమా నులను సంపాదించుకున్నారు. భౌతికంగా మాకు దూరమైనా.. మా మనసుల్లో మరిచిపోలేని జ్ఞాపకంగా ఎప్పటికీ ఉంటారని గుర్తుచేసుకున్నారు.




# పరాభవ నామం కొత్త వెలుగులు నింపాలి

**- సీఎం చంద్రబాబు ఉగాది శుభాకాంక్షలు**

*తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనం, పరవశింపచేసే వసంతకాల ఆగమనం, అన్నింటినీ మించిన ఆనందం, భావి జీవితంపై ఆశ రేకెత్తించే శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగు తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. మీరు, మీ కుటుంబసభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, మీ ఆశలు..ఆకాంక్షలు తీరి జీవన సాఫల్య ప్రయోజనాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను. పేదరికం లేని సమ సమాజ నిర్మాణం కోసం మనం తలపెట్టిన పీ4తో బాటు, వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందరూ అందిపుచ్చుకుని పురోగమించాలి. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' విజయవంతంగా ముందుకుసాగాలని ఆకాంక్షించారు.*

# కాంట్రాక్టర్లకు ఊరట..

**రూ.2 వేల కోట్ల బిల్లుల చెల్లింపులు - ఆదేశాల జారీ చేసిన ఆర్థిక శాఖ**

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన సుమారు 50,000 మంది చిన్న కాంట్రాక్టర్లకు ఊరటనిస్తూ దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన బిల్లుల చెల్లింపులకు ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రణాళికాబద్ధంగా పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని సీఎం చంద్రబాబు సూచించారు. బిల్లుల చెల్లింపులపై గత రెండు రోజుల నుంచి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కసరత్తు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ఏపీ ప్రభుత్వం మూడో విడత చెల్లింపులు చేసిన విషయం తెలిసిందే. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా ఉగాది నాటికి కొన్ని పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. చిన్న కాంట్రాక్టర్లకు బిగ్ రిలీఫ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ బిల్లులను ప్రభుత్వం విడుదల చేసింది. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎస్డీఆర్ఎఫ్ – ఎస్డీఎంఎఫ్ వంటి హెడ్స్ కింద పనులు చేసిన కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేయనుంది. కోటి రూపాయల్లోపు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లే అత్యధికంగా ఉన్నారని ఆర్థిక శాఖ వెల్లడించింది.

## రంజాన్ పండుగ వేళ..

# మైనార్టీ సోదరుడి ఇంటికి లోకేష్

- **తాడేపల్లిలో ఇఫ్తార్ విందుకు హాజరు**
- **ఆయన రాకతో కుటుంబంలో ఆనందం**
- **అనంతరం వారితో ప్రత్యేక ప్రార్థనలు**
- **అన్నివిధాల అండగా ఉంటానని హామీ**

తాడేపల్లి(చైతన్యరథం): పవిత్ర రంజాన్ మాసం వేళ జోరువాన లోనూ పేద ముస్లిం సోదరుడి నివాసానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాకతో ఆ ఇంట ఆనందాలు వెల్లివిరిశాయి. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణంలోని పోలకంపాడులో పేద ముస్లిం మైనార్టీ సోదరుడు షేక్ అమీర్ ఇంటిని మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా సందర్శించారు. అమీర్ కుటుంబసభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. షేక్ అమీర్ విజయవాడలోని ఓ ప్రైవేటు కంపెనీ లో లోన్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ముందుగా అమీర్ నివాసానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌ను కుటుంబసభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్లిం సంప్రదా యం ప్రకారం టోపీ ధరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీం సోదరులకు మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి ఇఫ్తార్ విందు స్వీకరించారు.

**మంగళగిరిలో త్వరలో మరో 2 వేల ఇళ్ల పట్టాల పంపిణీ**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ దేవుడు ఒక్కక్కరికి ఒక్కో అవకాశం ఇస్తాడు. ప్రజలకు మేలు చేసేందుకు నాలుగో సారి సీఎం అయ్యే అవకాశం చంద్రబాబుకి ఇచ్చాడు. రంజాన్ సందర్భంగా బాధ్యతగా ప్రతి ఏడాది ముస్లీం సోదరుడి నివాసాన్ని సందర్శిస్తున్నాను. మంగళగిరి



నియోజకవర్గంలో గత ఎన్నికల్లో 53 వేల మెజార్టీ అడిగితే ప్రజలు 91 వేల మెజార్టీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం. మొదటి విడతలో 3 వేల ఇళ్ల పట్టాలు అందిం చాం. త్వరలో మరో 2 వేల ఇళ్ల పట్టాలు అందిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని తెలిపారు.

**కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటానని హామీ**

ఇఫ్తార్ విందు సందర్భంగా అమీర్ కుటుంబసభ్యుల యోగక్షేమాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అమీర్ తల్లిదండ్రులు షేక్ అన్వర్, షెర్మ, ఇతర కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. లారీడ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబా న్ని పోషించుకుంటున్నానని, తనకు ఇద్దరు కుమారులు హమీఫ్, అమీర్, ఒక కుమార్తె షమీమ్ సంతానం అని అన్వర్ తెలిపారు. కుమార్తెకు వివాహం జరిపించానని, కుమారులిద్దరూ చిన్న ఉద్యో గాలు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం నివాసముంటున్న ఇరుకు ఇంటితో ఇబ్బందులు పడుతున్నామని, వర్షం వస్తే కారుతోందని,





పాత రేకుల ఇంటి స్థానంలో నూతన ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని, ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ వేళ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తమ ఇంటిని సందర్శించడంపై అమీర్‌తో పాటు కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి లోకేష్ అమీర్ కుటుంబానికి రంజాన్ బహుమ తిని అందజేశారు.

# డయేరియా కేసులు పునరావృతం కాకూడదు

- **డ్రైనేజీల్లోని పాత పైపులు తొలగించాలి**
- **వేసవిలో నీటి ఎద్దడిపై అప్రమత్తం**
- **అతి త్వరలో వంశధార పనులు పూర్తి చేస్తాం**
- **వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

శ్రీకాకుళం(చైతన్యరథం): శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవల ప్రబలిన డయేరియా వంటి ఘటనలు జిల్లాలో మరెక్కడా పునరావృతం కాకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో డయేరియా నివారణ, వేసవి కార్యాచరణ, ఉపాధి హామీ పథకంపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు



మాట్లాడుతూ ప్రజారోగ్యం విషయంలో ఎక్కడా అలసత్వం వహించకూడదని, డ్రైనేజీ కాలువల గుండా వెళుతున్న పాత మంచినీటి పైపులను ఇప్పటికే తొలగించే ప్రక్రియ ప్రారంభమైం దని, మిగిలిన వాటిని కూడా తక్షణమే మార్చి కొత్తవి వేయాలని అధికారులను ఆదేశించారు. సీఐడీ సీజ్ చేసిన వంశధార షట్టర్లు విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నామని, గొట్టా బ్యారేజీ వద్ద ఎప్రాన్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఎత్తిపోతల పథకాలు మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వంశధార పనులు అతి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న నీటిని వదిలి పెట్టాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలపై ప్రత్యేక దృష్టి సారించి సాగును లాభసాటిగా మార్చాలని అన్నారు. పారిశుధ్య పనుల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, గ్రావెల్ కొరతను నివారించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గొండు శంకర్, కూన రవికుమార్, ఎన్.ఈశ్వరరావు, మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ శక్తి







# దివ్యాంగులతో ఆత్మీయ విందు



















చైతన్యరథం

# పోలవరం నిర్వాసితులకు ఉగాది కానుక

- వారి ఖాతాల్లో రూ.226 కోట్లు జమ
- ఇళ్ల నిర్మాణానికి నిధుల పెంపు
- ఓటీఎస్ కింద అదనంగా మరో లక్ష
- నిర్వాసితుల మోముల్లో ఆనందం
- గత ఐదేళ్లూ జగన్ పట్టించుకోలేదు
- ఈ నెలాఖరుకు డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం
- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు



అమరావతి(చైతన్యరథం): ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో పోలవరం నిర్వాసితులు పండుగులు చేసుకోవడం మర్చిపో యా రని జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉగాది కానుకగా పోలవరం నిర్వాసితులకు 226 కోట్ల రూపాయలు చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బుధవారం వారి ఖాతాల్లో జమ చేసే విధంగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో కలసి మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మా ణం, నిర్వాసితుల సంక్షేమం రెండూ తమకు ముఖ్యమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారన్నారు. వచ్చే ఏడాది 2027 నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. పోలవరం పూర్తయ్యే లోపు గానే నిర్వాసితులకు పునరావాసం, పరిహారం చెల్లించే విధంగా ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. 2014-19లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగానే రూ.700 కోట్లు నిర్వాసితులకు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 21 నెలలలో 1940 కోట్లు నిర్వాసితులకు అందజేసి, వారికి అండగా నిలిచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 2025 సంక్రాంతికి 800 కోట్లు, దీపావళికి 914 కోట్లు, 2026 ఉగాది సందర్భం గా నేడు 226 కోట్లు వెరసి 1940 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. జగన్ పాలనలో కష్టాలు అనుభవించిన నిర్వాసితులు నేడు మళ్ళీ నిండు ఆనందంతో కనిపిస్తున్నారని అన్నారు.

### నిర్వాసితులకు జగన్‌రెడ్డి అన్యాయం

పోలవరం ప్రాజెక్టుకు 2014-19 తెలుగుదేశం హయాంలో కేంద్ర నిధులు సకాలంలో రాలేకపోయినా అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుంచి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి పనులు సాగించిందన్నారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.3880 కోట్లు..జగన్ హయాంలో కేంద్రం రీయింబర్స్ చేయగా ఆ నిధులను ప్రాజెక్టు పనులకు కేటాయించలేదు. నిర్వాసితులకు పరిహారము చెల్లించకుండా ఎక్కడికి మళ్లించారో ఏం చేశారో కూడా తెలియకుండా చేశారని విమర్శించారు. మాట్లాడితే నా ఎస్సీలు, నా ఎస్టీలు అని మొసలి కన్నీరు కార్చే జగన్ నిర్వాసితులు అత్యధికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ సోదరులకు చేసిన అన్యాయం అంతా అంతా కాదన్నారు. ఈ విషయమై జగన్ రాష్ట్ర ప్రజానీకానికి, ముఖ్యంగా పోలవరం నిర్వాసితులకు సమా ధానం చెప్పాలని మంత్రి నిలదీశారు. అప్పటివరకు పోలవరం ఊసెత్తే అర్హత జగన్‌కి లేదని ఆయన అన్నారు. ఈ ఉగాది కానుకగా సీఎం చంద్రబాబు పోలవరం నిర్వాసితులకు మరో కానుక ప్రకటించారని చెప్పారు. పోలవరం నిర్వాసితులకు సంబంధించి ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి 2,85,000 మాత్రమే చెల్లించే వారు.. ఈ మొత్తాన్ని 3,57,000కు పెంచారని చెప్పారు. అలాగే ఓటీఎస్ కింద అంటే కాలనీలో ఐదు సెంట్లు ఇళ్ల స్థలం అక్కర్లేకుండా వేరే చోటకి వెళదాం అనుకున్న వారికి అదనంగా ఇచ్చే లక్ష రూపా యలను రెండు లక్షలకు పెంచినట్లు కూడా మంత్రి చెప్పారు. దీంతో ఓటీఎస్ మొత్తం 5.57 లక్షలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే అని వివరించారు.

## షడ్రుచుల సమ్మేళనం - జీవిత పాఠం

**తెలుగు ప్రజలకు మంత్రి రామనారాయణ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం) తెలుగు నూతన సంవత్సరం "శ్రీపరాభవ" నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలుగు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితంలో ఎదురయ్యే తీపి, వదురు, కారం, ఉప్పు, పులుపు, చేదు వంటి భిన్న అనుభూతులకు (ఆనందం, దుఃఖం, కోపం, ఆశ్చర్యం, భయం, విరక్తి) ప్రతిరూపాలని మంత్రి పేర్కొన్నారు. జీవితంలో వచ్చే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ, సమతుల్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కొత్త ఏడాదిలో ప్రతి ఇంటిలోనూ కొత్త ఆశలు, ఆనందాలు చిగురించాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న దృఢ సంకల్పాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని గుర్తు చేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్రం మరింత శ్రేయస్సు సాధించేందుకు అందరూ కలిసికట్టుగా ధర్మ మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు.

## ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలి

**తెలుగు ప్రజలకు ఉగాది మంత్రి జనార్దన్‌రెడ్డి శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): తెలుగు వారి తొలి పండుగ ఉగాదిని పురస్కరించుకుని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది తెలుగు ప్రజలందరి జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వ ర్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలె, నూతన సంవత్సరంలో ప్రజలందరి భవిష్యత్తు సరికొత్త మేళవింపుతో, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన అభిలషించారు. ప్రజల చిరకాల వాంఛలు, ఆశయాలు సిద్ధించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఈ పాలన ఒక ఆశాదీపంలా నిలవాలని, ఏపీ అభివృద్ధి ప్రయాణం దేశానికే ఆదర్శం కావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్టు' మంత్రి చెప్పారు.

# లాభసాటి వ్యవసాయమే లక్ష్యం

- 'రైతన్నా మీకోసం' రైతులకు ఎంతో లబ్ధి
- మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగు
- రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే
- సీమ ప్రాజెక్టులపై చర్చకు రండి
- జగన్‌కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్

గోరంట్ల/శ్రీసత్యసాయి (చైతన్యరథం): రూ.30కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌గా తీర్చిదిద్దనున్నామని, దీంతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో పండ్ల తోటల సాగు పెంచి, ఉద్యానవన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యాలను కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి మార్చాలన్న లక్ష్యంతోనే 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. గోరంట్ల మండలం పాలసముద్రంలో 'రైతన్నా మీకోసం కార్యక్రమానికి మంత్రి సవిత బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులతో కలిసి ఆమె రైతుల ఇళ్లకు వెళ్లి, ఏయే పంటలు వేస్తే డిమాండ్ ఉంటుందో వివరించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు.

'ఈ నెల 13న మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశాము. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6 వేలు చొప్పున రూ.2,676 కోట్లు వేశాము. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు ఏటా రూ.20వేల చొప్పున 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ.8,985.41 కోట్లు జమ చేశాం. జిల్లాల్లో 2.65 లక్షల మంది రైతులకు రూ.360 కోట్లు జమ చేశాము. పెనుకొండ నియోజక వర్గంలో 45 వేల మందికి రూ.58 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామ'న్నారు.

'సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి. వ్యవసాయం లాభసాటిగా ఉండాలన్న ఉద్దేశంతోనే 'రైతన్నా మీకోసం' నిర్వహిస్తున్నాం. మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పంట సాగు చేసేలా చైతన్యపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఏయే పంటలు సాగు చేయాలి... ఏ మోతాదులో ఎరువులు వినియోగించాలి' అనే వివరాలను



వ్యవసాయాధికారులు, నిపుణులు రైతులకు వివరిస్తారని మంత్రి సవిత తెలిపారు.

### గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ

రాయలసీమకు సాగు, తాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా కుప్పానికి, మడకశిరకు సాగు, తాగునీటిని ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రూ.30 వేల కోట్ల గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌గా రాయలసీమను తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో పండ్ల తోటల సాగును పెంచి, ఉద్యానవన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యాలను కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రానున్న మూడేళ్లలో రాయలసీమ రూపు రేఖలు మారిపోవడం ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

### రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు రెడీ...

'రాయలసీమను రతనాల సీమగా మార్చాలని ఎన్టీఆర్ సంకల్పించారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు సీమకు తాగు, సాగునీరందించడానికి విశేష కృషి చేస్తున్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు వెచ్చించగా... వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో రూ.6,800 కోట్లు వెచ్చించాము. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పనకు ఏ ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందో చర్చకు రావాలి' అని జగన్‌కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్ విసిరారు.

# ఏపీలో పలు జిల్లాలకు పిడుగులతో వర్షాలు

అమరావతి(చైతన్యరథం): ఏపీలోని పలు జిల్లాల్లో పిడుగు పాటుతో కూడిన వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కోనసీమ, సత్యసా యి, నంద్యాల జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చింది.

మరోవైపు.. రాష్ట్రవ్యాప్తం గా పలు చోట్ల పిడుగులతో కూడిన వర్షం పడుతోంది. గన్నవరం విమానాశ్రయంలో భారీ ఈదురు గాలులు వీస్తున్నాయి. ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన ఇండిగో విమానం.. ప్రతికూల వాతావరణంతో ఇక్కడ దిగలేదు. సాయంత్రం నాలుగు గంటల నుంచి మంగళగిరిలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది.

### పిడుగుపాటుకు ఒకరి మృతి

తుళ్లూరు: గుంటూరు జిల్లా తుళ్లూరులో పిడుగుపాటుకు ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానిక మేరీమాత స్కూల్ మైదానంలో పిడుగుపడింది. అదే సమయంలో అక్కడ ఉన్న శ్రీనివాసరావుకు తీవ్రగాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా ఆయన మృతి చెందారు. బీఎస్ఆర్ కంపెనీలో ఆయన సర్వేయర్గా పనిచేస్తు న్నారు. మరోవైపు నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పాతకోట గ్రామంలో వర్షానికి ఓ ఇంటి గోడ కూలింది. ఈ ఘటనలో ఏడాది బాలుడు అభి మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే జయసూర్య పరామర్శించారు.



## సీతారామ కల్యాణం, బ్రహ్మోత్సవాలకు రండి

**దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత**



తాడేపల్లి (చైతన్యరథం): ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయంలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ సీతారామ కల్యాణం, కల్యాణ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను దేవదాయ శాఖ మంత్రికి బుధవారం అందజేశారు. తాడేపల్లిలోని మంత్రి నివాసంలో ఆయన్ను టీటీడీ ప్రతినిధులు, ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు మంత్రికి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఆహ్వాన పత్రికను స్వీకరించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సీతారాముల కల్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు, టీటీడీ దేవస్థానం వెంకటాయపాలెం సూపరింటెండెంట్ మల్లికార్జున, ఆలయ వేద పండితులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ 'జ్ఞానభూమి'కి**

## ప్రతిష్టాత్మక 'స్కోచ్' అవార్డు

**అధికారులను అభినందించిన మంత్రి డోలా**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ ప్రతిష్టాత్మకమైన 'స్కోచ్' అవార్డును కైవసం చేసుకుంది. విద్యార్థులకు 'జ్ఞానభూమి' పోర్టల్ ద్వారా రియల్ టైమ్‌లో పారదర్శకమైన సేవలు అందించినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ నెల 28న న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. లావణ్యవేణి అవార్డును స్వీకరిస్తారు. ఉత్తమ పనితీరు కనబరిచి ఈ ప్రతిష్టాత్మక అవార్డును సాధించినందుకు అధికారులను, సిబ్బందిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు మెరుగైన సేవలు అందించడంలో సాంకేతికతను జోడించి, పారదర్శకతను పెంచడం వల్లే ఈ గుర్తింపు లభించిందని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో అట్టడుగు వర్గాల విద్యార్థులకు అండగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

# నంద్యాల కలెక్టరేట్‌లో ఆత్మీయ కలయిక

***దివ్యాంగుల సమస్యలు తెలుసుకుని వారితో కలిసి భోజనం చేసిన మంత్రి ఫరూక్***

నంద్యాల (చైతన్యరథం): దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న ఆదరణకు, మమకారానికి నంద్యాల కలెక్టరేట్ సాక్ష్యంగా నిలిచింది. 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ నంద్యాల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. దివ్యాంగుల మధ్య కూర్చుని వారితో కలిసి భోజనం చేస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. భోజన సమయంలో దివ్యాంగులు తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొచ్చారు. వాటిని సానుకూలంగా విన్న ఆయన తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని భరోసా ఇచ్చారు.

భోజనం అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ 'ఈ రోజు మీ అందరితో కలిసి కూర్చుని భోజనం చేయడం నాకు ఎంతో తృప్తినిచ్చింది. మిమ్మల్ని దివ్యాంగులుగా చూడట్లేదు, నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానన్నారు. మీ చిరునవ్వులే మా ప్రభుత్వానికి అసలైన బలం." అన్నారు. భోజన సమయంలో మీరు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను నేను స్వయంగా నోట్ చేసుకున్నానని . వీటన్నింటినీ తక్షణం పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇప్పటివరకు ప్రయాణం కోసం మీరు ఇబ్బందులు పడేవారు. కానీ ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా మీరు ఎక్కడికైనా ఉచితంగా వెళ్లవచ్చు అని . ఇది



కేవలం పథకం కాదు, మీ ఆత్మగౌరవ ప్రయాణం." అని తెలిపారు శారీరక వైకల్యం మీ ప్రతిభకు అడ్డంకి కాకూడదని. విద్య, ఉపాధి రంగాల్లో మీరు రాణించేలా ప్రభుత్వం అన్ని రకాల మద్దతు ఇస్తుందని. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే మా సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మాది సంక్షేమ పాలన అని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే తమ ధ్యేయమన్నారు. మంత్రి ఫరూక్ ప్రొటోకాల్ పక్కన పెట్టి తమతో కలిసి సామాన్యుడిలా భోజనం చేయడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, రజియా సుల్తానా, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, రెవెన్యూ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి

***బీసీ సంక్షేమ శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశం***

అమరావతి (చైతన్యరథం:): బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, పరీక్ష ఒత్తిడిలో ఉండే వారికి వెన్నుదన్నుగా ఉంటూ భరోసా ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను, హాస్టళ్ల సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. పరీక్ష సరిగ్గా రాయలేకపోయానన్న ఆవేదనతో టెన్త్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. ఆ సమయంలో ఆ విద్యార్థికి వెన్నుతట్టే వారు ఉంటే, ఇంతటి ఘోరం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు పరీక్ష సరిగ్గా రాయలేకపోయాననే ఆవేదనతో గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ కు చెందిన టెన్త్ విద్యార్థి రాకేశ్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి నివేదికను తక్షణం ఇవ్వాలని



గుంటూరు డీబీసీడబ్ల్యూవోను ఆదేశించారు. విద్యార్థి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. హాస్టళ్లో మిగిలిన విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా చూడాలని డీబీసీడబ్ల్యూవోను, వార్డెన్‌ను ఆదేశించారు. ప్రతి విద్యార్థి కదలికపైనా దృష్టి పెట్టాలని, పరీక్షలకు మానసికంగా సన్నద్ధమయ్యేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. అనారోగ్య లక్షణాలున్న విద్యార్థులను గుర్తించి తక్షణం వైద్య సేవలందించాలని, మానసిక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడించాలన్నారు. మార్కులు, ఫలితాలతో పాటు నైతిక విలువలతో కూడిన జీవనమే ప్రధానమని విద్యార్థులకు మంత్రి సూచించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి ఒత్తిడి గురికావొద్దని, ఏవైనా సందేహాలుంటే ఉపాధ్యాయులు, వార్డెన్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేలా కష్టపడాలని, క్షణికావేశంతో ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదన్నారు.

# బాబాయ్‌ని చంపేసిన అబ్బాయిలకు త్వరలో జైలుకే

**శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**

మంగళగిరి (చైతన్యరథం): వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దోషులను కాపాడేందుకు జగన్మోహన్ రెడ్డి ఆయన బృందం చేస్తున్న విశ్వప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్ రాసిన స్క్రిప్టునే అవినాష్ రెడ్డి ప్రెస్ మీట్‌లో వల్లించారని ఆమె విమర్శించారు. బుధవారం ఆమె మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'ఎంపీ సీటు కోసమే సొంత బాబాయిని అత్యంత పాశవికంగా చంపిన దుర్మార్గులు, ఇప్పుడు న్యాయం కోసం పోరాడుతున్న సునీతమ్మ పైనా కుట్రలు పన్నడం సిగ్గుచేటు. కడప ఎంపీ సీటు కోసమే వివేకా హత్య జరిగింది అని జగన్ సొంత చెల్లెలు షర్మిలే సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. దీనిపై నోరు విప్పే ధైర్యం జగన్‌కు గానీ, అవినాష్‌కు గానీ ఉందా? హత్య జరిగిన రోజు సాక్షి ఛానల్‌లో ప్రతి రెండు గంటలకు ఒక వార్త మార్చారు. మొదట గుండెపోటు అన్నారు, తర్వాత రక్తపు వాంతులు అన్నారు, చివరకు హత్య అని చెప్పారు. ఇదంతా జగన్ డైరెక్షన్‌లోనే జరిగింది. ఆ సమయంలో సాక్షి ఎడిటర్ తాడేపల్లి ప్యాలెస్‌కు వరుస ఫోన్లు చేయడం వాస్తవం కాదా? తెల్లవారుజామున 5 గంటలకే హత్య విషయం జగన్‌కు తెలుసని మాజీ సీఎస్ అజయ్ కల్లం తన స్టేట్‌మెంట్‌లో చెప్పారు. అంతటి విపత్తు జరిగితే, జగన్ కనీసం హెలికాప్టర్ తీసుకోకుండా, నెమ్మదిగా టిఫిన్లు చేసి 8 గంటల పాటు కార్లో ప్రయాణం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి? ఆ ప్రయాణంలోనే "రక్తం తుడిచేయండి, కుట్లు వేయండి" అని ఫోన్లో ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా? ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సీబీఐ విచారణ కావాలని కోర్టుకు వెళ్లిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక తనకు సంబంధం లేదన్నట్లు సీబీఐ వద్దని చెప్పడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనం. హత్య జరిగిన రోజున అవినాష్ రెడ్డి అనేకమందికి ఫోన్లు, మెసేజ్లు చేసినట్టు ఆధారాలు ఉన్నాయి. అవినాష్ ఒక ముద్దాయి అని తేలినప్పటికీ ఆయనను వెనకేసుకురావడం వెనుక ఉన్న 'అంతఃపుర రహస్యం' ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

'వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు అవినాష్ రెడ్డిని కాపాడేందుకు జగన్మోహన్ రెడ్డి ఆడుతున్న నాటకాలు పరాకాష్టకు చేరుకున్నాయి.



సీబీఐ అధికారులు సంకెళ్లు పట్టుకొని వెతుక్కుంటూ వస్తే అరెస్టు నుంచి తప్పించుకోవడానికి అవినాష్ రెడ్డి కర్నూలు హాస్పిటల్‌లో దొంగలా దాక్కున్న విషయం రాష్ట్రం అంతా చూసింది. ఎవరికో ఒంట్లో బాగోలేదని సాకు చెప్పి పోలీసుల కళ్లు గప్పి తిరగడం వాస్తవం కాదా? ఇవన్నీ పక్కన పెట్టి, ఇప్పుడు ఏమీ ఎరగనట్టు ప్రెస్‌మీట్లు పెడుతుంటే జనం నవ్వుకుంటున్నారు' అని ఎద్దేవా చేశారు. కేసును పక్కదారి పట్టించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారే, చనిపోయిన వివేకానంద రెడ్డి గారి వ్యక్తిత్వం (క్యారెక్టర్) గురించి తప్పుగా మాట్లాడటం అత్యంత దారుణమన్నారు. హంతకులను వదిలేసి, బాధితుడినే దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేయడం మీకే చెల్లింది. అవినాష్ రెడ్డి తన ప్రెస్ మీట్‌లో ఇది "మర్డర్ ఫర్ గెయిన్" అని మాట్లాడారు. నిజానికి ఇది వ్యక్తిగత లాభం కోసం జరిగిన హత్య కాదు.. ఇది "మర్డర్ ఫర్ వైసీపీ పొలిటికల్ గెయిన్" వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం జరిగిన హత్య. అదే మాట గనుక అవినాష్ ఒప్పుకొని ఉంటే, ఈ పాటికే కేసు ఒక కొలిక్కి వచ్చేదని వ్యాఖ్యానించారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా సునీతా రెడ్డికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని మేము నమ్ముతున్నాం. ఈ హత్య చేయించింది ఎవరు? వెనకుండి నడిపించిన సూత్రధారులు ఎవరు? అనే విషయాలను సీబీఐ త్వరగా బయటపెట్టాలని మేము కోరుతున్నాం. రక్తపు మరకలు కడిగేయాలని ఆదేశించిన వారు, సాక్ష్యాలను తారుమారు చేసిన వారు ఎంతటి వారైనా సరే శిక్ష పడక తప్పదని అనురాధ హెచ్చరించారు.

# ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి'

- రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- శ్రీకాకుళం మండలం రాగోలులో ప్రారంభం
- ప్రయాణం అనంతరం ఆత్మీయ విందు

శ్రీకాకుళం(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం నియోజకవర్గం లోని రాగోలులో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో కలిసి 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా దివ్యాంగులతో ముచ్చటించారు. అనంతరం స్వయంగా వారిని బస్సులో ఎక్కించి రాగోలు నుంచి



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు వారితో కలిసి ప్రయాణించారు. సుమారు 30 నిమిషాల పాటు వారితో ప్రయాణిస్తూ వారి ఆరోగ్య పరిస్థితి, చదువు, కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు గుర్తు చేశారు. చంద్రబాబు సారథ్యంలో దివ్యాంగుల పెన్షన్‌ను పెంచినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబా బుదేనని అన్నారు. దివ్యాంగులు ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. జిల్లాలో సుమారు 43 వేల మంది దివ్యాంగులకు, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల మందికి ఈ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరు తుందని అన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని బస్ స్టేషన్లలో వారి కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని దివ్యాంగులు తెలిపారు.

## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

**- పథకాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి (చైతన్యరథం): రాష్ట్రంలోని దివ్యాంగుల ఆత్మగౌరవ జీవనానికి భరోసా కల్పిస్తూ, వారి సంక్షేమానికి సరికొత్త రూపమిస్తూ "దివ్యాంగ శక్తి" పథకాన్ని బుధవారం మధ్యాహ్నం రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వారి ఆత్మగౌరవానికి వేసే బలమైన అడుగు అని అభివర్ణించారు. సమాన అవకాశాలతో ముందుకు సాగే సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, వారి ఆర్థిక, సామాజిక ఎదుగుదల కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని



దివ్యాంగులు, రవాణా శాఖ, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారితో పాటు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామ శాఖల అధ్యక్షులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విత్తనం నుంచి విక్రయం వరకు
# రైతన్నా..మీ కోసం




- వ్యవసాయం లాభసాటికి ఐదు సూత్రాలు
- కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు మేలు
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- కాపవరం గ్రామంలో విస్తృత పర్యటన

నిడదవోలు(చైతన్యరథం): ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని, విత్తనం నుంచి విక్రయం వరకు పండించిన ప్రతి గింజను కొనే బాధ్యత ప్రభుత్వానిదేనని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరం గ్రామంలో విస్తృతంగా పర్యటించా రు. రైతుల ఇంటింటి సందర్శన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మార్చి 16,17,18,23,24,25 తేదీల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో కలిసి పాల్గొంటు న్నారు. ఇళ్లకు వెళ్లి రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. రైతాంగం సమస్యలు, సాగు అవసరాలు, ఎరువుల లభ్యత తీరును అడిగి తెలుసుకున్నారు 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' నిధులు అందిన తీరును రైతుల ఫోన్లలోనే మెసేజ్ ద్వారా చూపిస్తూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంద ని భరోసా ఇచ్చారు. వ్యవసాయం లాభసాటికి ఐదు సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

కాపవరం పర్యటనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతుల విజ్ఞప్తి మేరకు సుమారు 600 ఎకరాల ఆయకట్టుకు వెళ్లేందుకు వీలుగా రూ.35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పుంత రోడ్డు పనులను మంత్రి దుర్గేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో 'పల్లె పండుగ' పథకం కింద నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం మార్టేరు-ప్రక్కిలంక ప్రధాన రోడ్డు పనులను పరిశీలించి నాణ్యతతో త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో కొత్త రోడ్లు వేయకపోగా కనీసం ఉన్న రోడ్లకు తట్టెడు మట్టి వేసి మరమ్మత్తులు చేసిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాలకు అండగా ఉంటాం

**- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**- 1,500 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ**

నూజివీడు (చైతన్యరథం): పేదల సంక్షేమమే ధ్యేయంగా అణగారిన వర్గాలకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గృహ నిర్మాణ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నూజివీడు నియోజకవర్గం లోని 1,500 మంది ముస్లింలకు తన సొంత నిధులు రూ. 15 లక్షలతో నూతన వస్త్రాలను (రంజాన్ తోఫా) పంపిణీ చేశారు. పట్టణంలోని 23 వార్డులకు చెందిన ముస్లిం కుటుంబాలకు మంత్రి తన ఓఎస్డీ ప్రకాష్‌రావు ద్వారా ఈ కానుకలను అందజేశారు. వర్చువల్ విధానంలో పాల్గొన్న మంత్రి ముస్లిరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 'క్రమశిక్షణ, సహనం, దాతృత్వం, ఆత్మ నియంత్రణకు రంజాన్ మాసం ప్రతీక అన్నారు. పేద-గొప్ప తారతమ్యం లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. టీడీపీ ఎప్పుడూ ముస్లింలకు రాజకీయంగా, సామాజికంగా అగ్రతాంబూలం ఇస్తుందని పేర్కొన్నారు. గతంలో అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక పాత్ర పోషించారని, షరీఫ్‌ని శాసనమండలి చైర్మన్‌ను చేసి ముస్లింలకు రాజకీయ గౌరవం కల్పించారని గుర్తు చేశారు.

ఇటీవల నియమించిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ నిజాముద్దీన్, కమిటీ సభ్యులు చాలా తక్కువ సమయంలోనే అద్భుతమైన అభివృద్ధి పనులు చేస్తూ పారదర్శకత చాటుకుంటున్నారని మంత్రి అభినందించారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే మక్కా యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆర్థిక సాయం, సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## దివ్యాంగులకు ఉగాది కానుక 'దివ్యాంగ శక్తి': బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె (చైతన్యరథ:): కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం బనగానపల్లెలో నిర్వహించిన 'దివ్యాంగ శక్తి' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 'రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. 'స్త్రీ శక్తి' తరహాలోనే దివ్యాంగుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో సుమారు 12.76 లక్షల మంది దివ్యాంగులకు దీనివల్ల లబ్ధి చేకూరుతుంది. ఈ పథకం వల్ల ప్రభుత్వంపై ఏడాదికి రూ.207 కోట్ల భారం పడుతున్నా వెనకాడ'ట్లేదు. 'ఉగాది రంజాన్ కానుకగా 10వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాం. ఇప్పటికే రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజంలకు గౌరవ వేతనాలను విడుదల చేశామ'న్నారు.

వైసీపీపై ఫైర్: 'రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు జరుగుతుంటే వైసీపీ నేతలకు కనబడకపోవడం దురదృష్టకరం. వారు కళ్లున్న కబోదుల్లా మారారు. 'సూపర్ సిక్స్' హామీలన్నింటినీ సూపర్ సక్సెస్ చేస్తున్నాం.' అని మంత్రి చెప్పారు.

చైతన్యరథం

# కూటమి ప్రభుత్వంతోనే ముస్లింల సంక్షేమం, అభివృద్ధి

- చంద్రబాబు నాయకత్వంలోనే మైనార్టీల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభ్యున్నతి
- ఇమాం, మౌజమ్‌లకు గౌరవ వేతనం కింద రూ.45కోట్లు విడుదల చేశాం
- పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఇస్తున్నాం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



మంగళగిరి (చైతన్యరథం): ముస్లింల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభ్యున్నతికి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ముస్లింలు సంక్షేమంతో పాటు, అభివృద్ధి ఫలాలు అందుకున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 10వేల మంది ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం కింద ఈ నెల 17న రూ.45కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. 2026-27 బడ్జెట్‌లో రూ.6,090 కోట్ల కేటాయింపులు మైనార్టీలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక ప్రేమ తెలియజేస్తోందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం లకు ప్రభుత్వం తరపున జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో రూ.1.5 కోట్లు విడుదల చేసి ఇఫ్తార్ విందు ఇస్తున్నామని పేర్కొన్నారు.

**జీవో 47తో వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కొట్టేయాలని వైసీపీ చూసింది**

'జగన్ విధ్వంస పాలనలో అనేక ముస్లిం ఆస్తులను వైసీపీ నాయకులు కబ్జా చేశారు. జీవో 47తో వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని వైసీపీ ప్రభుత్వం వివాదాల్లోకి నెట్టింది. వాటిని ముస్లిం సంక్షేమానికే ఉపయోగించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సుమారు 1,500 వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని సర్వే చేశాం. త్వరలో వాటిని ఆన్‌లైన్ చేస్తాం. రాజధాని అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం రూ.13కోట్లు కేటాయిస్తే.. వైసీపీ కనీసం నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేయాలని చూసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పనులు త్వరితగతిన ప్రారంభించింది. కడప, విజయవాడ హజ్ హౌస్‌ల ను త్వరలోనే ప్రారంభిస్తాం. ఉర్దూ భాష అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉర్దూ అకాడమీకి రూ.7 కోట్లు మంజూరు చేశాం. వైసీపీ మాత్రం కేవలం రూ.లక్ష మాత్రమే ఇచ్చింది.. ఉర్దూ ఘర్, షాదీఖానాల నిర్మాణానికి రూ.2.85 కోట్లు మంజూరు చేశాం. టీడీపీ ప్రభుత్వం ఇప్పటివరకు 342 షాదీఖానాలు నిర్మిస్తే.. వైసీపీ ప్రభుత్వం హయాంలో కేవలం రెండే మాత్రమే నిర్మించారు. ఏపీజే అబ్దుల్ కలాం ఓవర్సీస్ పథకానికి రూ.20 కోట్లు విడుదల చేశాం. జగన్ రెడ్డి ఈ పథకం నిలిపివేయడంతో విద్యార్థులు అనేక ఆర్థిక ఇబ్బందులుపడ్డారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి 347 మందిని హజ్ యాత్రకు పంపుతున్నాం. హజ్ యాత్ర చేస్తున్న ప్రతి ముస్లింకు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తున్నాం."

**సంక్షేమ ఫలాలతో ముస్లింల సమగ్ర అభివృద్ధి**

"రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నికల హామీలను 95 శాతం వరకు అమలు చేశాం. ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల వారికి మేలు చేశాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో 4.38 లక్షల ముస్లింలకు ఏడాదికి రూ.3,511 కోట్లు ఖర్చు చేస్తున్నాం. 4.5 లక్షల మందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఒక కుటుంబంలో ఐదారుగురు పిల్లలున్నా అందరికీ ఈ పథకం అందజేస్తున్నాం. 19,215 మంది విద్యార్థులకు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రూపంలో రూ.264 కోట్లు విడుదల చేశాం. దీపం-2 పథకం కింద 6.20 లక్షల మంది మైనార్టీ కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.158 కోట్లు ఖర్చు చేస్తున్నాం. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం."

**వైసీపీ వేధింపులతో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య**

'నా మైనార్టీ సోదరులు అని చెప్పుకుని వారితో ఓట్లు వేయించుకున్న జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వారి సంక్షేమాన్ని అటకెక్కించాడు. జగన్ ఐదేళ్లలో అనేక మంది ముస్లింలు దాడులకు గురయ్యారు. వైసీపీ వేధింపులతో నాడు నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం రైల్వే ట్రాక్‌పై పడి ఆత్మహత్య చేసుకుంది. హాజీర్ హబీ అనే అమ్మాయి వైసీపీ నాయకుల వేధింపులతో ఆత్మహత్య చేసుకుంది. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం నిలిపివేసి .. మసీదుల నిర్వహణను గాలికొదిలేశాడు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో 60వేల ఎకరాల్లో ఉన్న వర్ఫ్ భూముల్లో 32వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. ముస్లింలకు వర్తించే సుమారు పది పథకాలను జగన్ రద్దు చేశాడు' అని నసీర్ అహ్మద్ ధ్వజమెత్తారు.

# వైసీపీ హయాంలో భూ వేధింపులు

- రెవెన్యూ రికార్డుల మాయాజాలం.. నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్ మార్పిడి
- వారసత్వ భూమి కబ్జా.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు



మంగళగిరి (చైతన్యరథం): వైఎస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం భాకరాపేట గ్రామానికి చెందిన రత్నమ్మ మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణకు హాజరై తన సమస్యలపై మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుకు వినతిపత్రం అందజేసింది. 'మా గ్రామంలో సుమారు 40ఏళ్ల క్రితం మిలిటరీ కోటా కింద ప్రభుత్వం 'ప్రాంచెస్ బాబు'కి సర్వే నెం.233/3లో భూమి కేటాయించింది. తదనంతరం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆ భూమిని మేము 2018లో కొనుగోలు చేశాం. అది ప్రస్తుతం 22(ఎ) (నిషిద్ధ భూముల జాబితా)లో ఉండటంతో దానిని తొలగించి రిజిస్ట్రేషన్ చేయాలని గత ప్రభుత్వ హయాంలో కలెక్టరుకు అర్జీ పెట్టుకున్నాం. మేము టీడీపీ సానుభూతిపరులమని ఆ ఫైలును అప్పట్లో పక్కన పడేశారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన రమాదేవి అర్జీ ఇదీ... మా గ్రామంలో సర్వే నెం.1469లో 4.75 ఎకరాల భూమి నా పేరిట ఉంది. దానికి సంబంధించి హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. గతంలో పనిచేసిన తహసీల్దారు ఇరు పక్షాల ఆధారాలను పరిశీలించి, సదరు భూమి నాదేనని ధ్రువీకరిస్తూ 16.5.2024న ఒక లేఖ విడుదల చేశారు. కోర్టులో కేసు పెండింగులో ఉన్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ ప్రస్తుత తహసీల్దారు ఆ భూమిని నిబంధనలకు విరుద్ధంగా కొమ్మరాజు వాసు అనే వ్యక్తి పేరు మీద ఆన్‌లైన్ చేశారు.

అన్నమ్మయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం తవళం గ్రామానికి చెందిన చంద్రకళ ఫిర్యాదులో సారాంశం... మా గ్రామంలో సర్వే నెం.552/4లో 1.19 ఎకరాల భూమి నా తండ్రి దేవరింటి కృష్ణప్ప పేరు మీద ఉంది. ఆయనకు నేను వారసురాలను. నేను వృద్ధాప్యంలో ఉండి, కాలు విరిగి మంచానికే పరిమితం కావడంతో ఇదే అదనుగా భావించిన గంగాదొడ్డి రవీంద్ర భార్య రాధమ్మ ఆ భూమిని అక్రమంగా ఆమె పేరిట నమోదు చేయించుకుంది. నా తండ్రి భూమి గురించి వెళ్లి నిలదీయగా వృద్ధుడని కూడా చూడకుండా తండ్రీకూతుళ్లపై రాధమ్మ కుటుంబ సభ్యులు భౌతికదాడులకు పాల్పడ్డారు. ఈ విషయంపై నిమ్మనపల్లి తహసీల్దారు కార్యాలయంలో అర్జీ పెట్టుకున్నా ఇప్పటివరకు ఎటువంటి న్యాయమూ జరగలేదు.

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు మండలం చెమర్తి గ్రామానికి చెందిన సురేష్ అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.816లో సుమారు 1.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నీటి కుంటను గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమంగా పూడ్చివేసి భూమిని చదును చేసి మొక్కలు నాటాడు. దశాబ్దాలుగా గ్రామ పశువుల దాహార్తి తీరుస్తున్న ఈ కుంటను మూసివేయడంతో మూగజీవాలకు తాగునీరు కరువైంది. సదరు వ్యక్తికి ఇప్పటికే దాదాపు 10 ఎకరాల సెటిల్మెంట్ పట్టా భూమి ఉన్నప్పటికీ అత్యాశతో ప్రభుత్వ భూమిని నీటి వనరులను ఆక్రమించాడు.

తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం చిలకపాడు గ్రామానికి చెందిన రామారావు అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.14/1లో ఉన్న 2.32 ఎకరాల భూమిని మరిడి సీతామహాలక్ష్మి పేరిట కొనుగోలు చేశాము. ఈ భూమికి గత 33 ఏళ్లుగా స్పష్టమైన రికార్డులు ఉన్నాయి. 18.12.1996న కొనుగోలు చేసినప్పటి నుంచి ఆమె ఆధీనంలోనే ఉంటూ పన్నులు చెల్లిస్తూ సాగు చేసుకుంటున్నాం. 1996లో ప్రభుత్వం జారీ చేసిన పాసుపుస్తకం, అడంగల్/పహాణీ ఫారం-12లో కూడా 2023 వరకు ఆమె పేరే ఉంది. 2024లో చేపట్టిన రీసర్వే ప్రక్రియలో అప్పటి విలేజ్ సర్వే అధికారి కనకరాజు ఎటువంటి ముందస్తు సమాచారం లేదా నోటీసు ఇవ్వకుండా, ఏకపక్షంగా సీతామహాలక్ష్మి పేరును రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించారు. అన్నదమ్ముల వాటా ప్రక్రియలో భాగంగా ఇటీవల రికార్డులు పరిశీలించగా ఈ భూమిని 21(ఎ) జాబితాలోకి మార్చారు. దశాబ్దాలుగా చట్టబద్ధమైన హక్కులు కలిగి ఉన్న నా భూమి అధికారుల నిర్లక్ష్యం లేదా కావాలని చేసిన మార్పులతో ఆన్‌లైన్ రికార్డుల్లో కనిపించకుండా పోయింది.

నెల్లూరు జిల్లా గూడూరు మండలం చెయిళ్ళ గ్రామానికి చెందిన సురేష్ అర్జీ... నా సొంత ఇంటి స్థలాన్ని ఊడి రమణయ్య ఆక్రమించగా... దానిని ప్రశ్నించినందుకు గత జనవరి నెలలో అతడు కత్తి, కర్రలతో నాపై దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో సురేష్ తీవ్రంగా గాయపడ్డాడు. రమణయ్యతో పాటు ఊడి వీరరాఘవయ్య, ఊడి వెంకటరమణయ్య, ఊడి మస్తానయ్య కలిసి "నిన్ను చంపేస్తాం" అంటూ నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా నిందితులపై ఇప్పటివరకు ఎటువంటి 'ఛార్జిషీట్' దాఖలు చేయలేదు. పైగా వారు వత్తాసు పలుకుతూ తననే ఏదో ఒక అక్రమ కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా... మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట


**- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి**



అమరావతి (చైతన్యరథం): దివ్యాంగుల అభ్యున్నతికి "దివ్యాంగ శక్తి" నూతన పథకానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ. 6వేలు పెన్షన్ అందిస్తున్నామని, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు అందజేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. విశాఖపట్నం లో రూ.200 కోట్ల భారీ వ్యయంతో అత్యంత ఆధునికమైన 'పారా స్పోర్ట్స్ కాంప్లెక్స్' నిర్మిస్తున్నామని, ఇది దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి క్రీడా కేంద్రం కావడం గమనార్హమన్నారు. దివ్యాంగుల కోసం పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తున్నామని, దివ్యాంగ విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం త్రీవీలర్ మోటారు సైకిళ్ల పంపిణీకి చర్యలు చేపట్టామని, గతంలో నిలిచిపోయిన రుణ రాయితీ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ హయాంలో దివ్యాంగులను పూర్తిగా విస్మరించారు. కనీసం ఒక్క రూపాయి సాయం కూడా చేయలేదని మంత్రి విమర్శించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన "ఇంద్రధనుస్సు" కార్యక్రమం దివ్యాంగుల జీవితాల్లో నిజమైన మార్పు తెచ్చిందని కొనియాడారు.

## తిరుపతి ఆటోనగర్‌లో రోడ్డు ప్రమాదం

**గోల్డెన్ అవర్‌లో చేరిన 108 అంబులెన్స్ సేవలు**




తిరుపతి (చైతన్యరథం): తిరుపతి ఆటోనగర్ ప్రాంతంలో లారీ, వ్యాన్ ఢీకొన్న ఘటనలో మొత్తం 8 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది గోల్డెన్ అవర్‌లోనే సంఘటనాస్థలానికి చేరుకుని గాయపడినవారికి ప్రాథమిక చికిత్స అందించారు. క్షతగాత్రులను వెంటనే తిరుపతిలోని సిమ్స్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారు నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతానికి చెందినవారు అని సమాచారం.

## త్వరలో విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు

**- జీఎం, ఉన్నతాధికారులను భర్తీ చేస్తాం**
**- ఏపీలో రూ.70,232 కోట్ల రైల్వే ప్రాజెక్టులు**
**- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్**

అమరావతి(చైతన్యరథం): విశాఖపట్నం రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. బుధవారం లోక్‌సభలో ఆయన మాట్లాడారు. వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని ఆగస్టు 2024లో ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు అప్పగించిందని ప్రస్తావించారు. సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 2025 జనవరిలో ఈ జోన్‌కు శంకుస్థాపన జరిగిందని.. ప్రస్తుతం ప్రధాన కార్యాలయ భవన పునాది పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీఎంఆర్‌డీఏ భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. 2009–2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025–26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం – అమరావతి – నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్ల) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ప్రారం భమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ.70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ – గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ – గుంటూ రు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.




# ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం "దివ్యాంగ శక్తి" పథకం

**- రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర**



అనకాపల్లి (చైతన్యరథం): దివ్యాంగుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం తనకున్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకుందని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన అనకాపల్లి ఆర్టీసీ డిపోలో ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయకృష్ణన్‌లతో కలిసి దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... 'దివ్యాంగుల దినోత్సవం నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీని రికార్డు స్థాయిలో రెండు నెలల్లోనే కార్యరూపంలోకి తీసుకువచ్చామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పెన్షన్‌ను రూ.500 నుంచి రూ. 3,000కు పెంచారని, ఇప్పుడు దానిని రెట్టింపు చేశామని గుర్తు చేశారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, వారి సహాయకులకు కూడా ఛార్జీలో 50 శాతం రాయితీ కల్పించడం ప్రభుత్వ ఉదారతకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన దివ్యాంగ కార్పొరేషన్ రుణాలను త్వరలోనే పునరుద్ధరిస్తామని, తద్వారా దివ్యాంగులు స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో ట్రై సైకిళ్లు ఇచ్చేవారమని, ఇప్పుడు ఆధునిక బ్యాటరీ ట్రై సైకిళ్లను అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 64లక్షల మందికి ఇంటి వద్దే పెన్షన్లు అందిస్తున్నామని, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు కేంద్రం నుంచి వేల కోట్ల నిధులు తెచ్చామని, అనకాపల్లిలో రూ. 1.50 లక్షల కోట్ల పెట్టుబడితో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా స్థానికులకు భారీగా ఉపాధి కల్పిస్తామని స్పష్టం చేశారు. దివ్యాంగులతో మంత్రి స్వయంగా రిబ్బన్ కట్ చేయించి, బస్సులో వారితో కలిసి ప్రయాణించి టికెట్లను అందజేశారు. దివ్యాంగుల ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి రవీంద్ర భరోసా ఇచ్చారు.

# దివ్యాంగుల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాం

***- నిడదవోలులో "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్***



నిడదవోలు (చైతన్యరథం): దివ్యాంగుల్లో ఆత్మగౌర వాన్ని పెంపొందిస్తూ, వారికి సమాజంలో సముచిత స్థానం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ గారు పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని "ఐ లవ్ నిడదవోలు" సెంటర్ వద్ద "దివ్యాంగ శక్తి" ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి స్వయంగా బస్సులో ప్రయాణించి... దివ్యాంగులకు మొదటి 'జీరో టికెట్' అందజేశారు. అనంతరం వారితో కలిసి విందు భోజనంలో పాల్గొని స్వయంగా వడ్డించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. నియోజకవర్గంలో మొత్తం 4,436 మంది దివ్యాంగులకు నేరుగా లబ్ధి చేకూరుతుందని మంత్రి వెల్లడించారు. నిడదవోలులో దివ్యాంగుల కోసం ప్రత్యేక భవన నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్ ద్వారా స్థలం కేటాయించామని, నిలిచిపోయిన రుణ రాయితీ పథకాన్ని త్వరలోనే పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో దివ్యాంగులు స్వతంత్రంగా, గౌరవంగా జీవించేలా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. చివరగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# సుస్థిర సాగుకు 'బాబు' సరికొత్త బాట!


మనిషి మనుగడకు మూలస్తంభంగా నిలిచిన వాడు రైతు. నేలను దున్ని మట్టి నుండి అన్నాన్ని బయటకు తీసిన తొలి శాస్త్రవేత్త రైతు. నాగటి చాళ్ళలో దేశ భవిష్యత్తును చూపించిన తొలి దార్శనికుడు రైతు. తాను తింటూ పది మందికి పెడుతూ అందరూ సుఖంగా బతకాలని కోరుకునే తొలి సమ సమాజ సిద్ధాంత కర్త రైతు. దేశానికి అన్నం పెట్టె రైతును గౌరవంగా చూసే ఆదర్శ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు. రైతు పచ్చగా ఉంటేనే దేశం,రాష్ట్రం పచ్చగా ఉంటుందనేది సియం చంద్రబాబు నమ్మకం.అందుకే నేడు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు అత్యాధునిక వ్యవసాయం ఆవిష్కరణకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చే లక్ష్యంగా సాగు ఖర్చు తగ్గించి ఆదాయం పెంచి సుస్థిర వ్యవసాయానికి సరికొత్త బాట వేసేందుకు రైతన్నానీ కోసం అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాగు లాభదాయకం కావాలంటే ఏం చేయాలో ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు వివరించనున్నది.సాంకేతికతను, సంప్రదాయాన్ని మేళవించి రైతుకు భరోసా కల్పించేందుకు సియం చంద్రబాబు ప్రకటించిన పంచ సూత్ర ప్రణాళిక వ్యవసాయ రంగంలో ఒక నూతన విప్లవానికి నాంది పలకనున్నది. రైతే రాజు అనే మాట అక్షర సత్యం కావాలంటే ఈ ప్రణాళికాబద్ధమైన మార్పులు ఎంతో అవసరం. వ్యవసాయం స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చివేసి లాభసాటిగా మార్చి వేసేందుకు నీటి భద్రత.– డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్. ఫుడ్ ప్రాసెసింగ్.– మార్పులకు శ్రీకారం చుట్టారు. ఎరువుల వినియోగం, వాతావరణ ఆధారిత వ్యవసాయం, నీటిపారుదల సలహాలు, పంటలకు అనుగుణంగా డేటా ఆధారిత సలహాలు, డ్రోన్లు, వ్యవసాయ యంత్రాల సేవలతో అనుసంధానం చెయ్యడం, డ్రోన్‌తో పిచికారీ, ఏఐ ఆధారిత కీటక గుర్తింపు వంటి అనేక విధానాలను అందుబాటులోకి తెనున్నారు.గిట్టుబాటు ధర భరోసా, పంట పండిన తర్వాత దళారీల ప్రమేయం లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అమ్ముకునేలా మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం.ప్రత్యామ్నాయ పంటలు వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, తక్కువ నీటితో ఎక్కువ లాభాన్నిచ్చే ఉద్యానవన పంటల వైపు రైతులను ప్రోత్సహించడం, ప్రతి గ్రామంలోనూ రైతు సదస్సులు నిర్వహించి, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి మాట్లాడి వారికి అవగాహన కల్పించనున్నారు.

వ్యవసాయ రంగంలో సాంకేతికతను ప్రవేశ పెట్టి తద్వారా సాగు ప్రక్రియలో పెను మార్పులు తీసుకురావాలని సియం చంద్రబాబు లక్ష్యం పెట్టుకొన్నారు.అందుకే గతంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఏ స్థాయిలో గుర్తింపు పొందిందో,అదే తరహాలో వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ స్థాయిలో మరియు అత్యాధునిక సాంకేతికతతో అనుసంధానించాలనే ఉద్దేశ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) యూనివర్సిటీ ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించారు.అగ్రి బిజినెస్‌మెన్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) ఏర్పాటు చేసి సాగును బాగు చెయ్యడానికి బాబు ప్రణాళిక సిద్ధం అయ్యారు. వ్యవసాయాన్ని కేవలం ఒక కాయకష్టంగా కాకుండా, లాభసాటి వ్యాపారంగా మార్చడం, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న సాగు పద్ధతులను, మార్కెటింగ్ మెళకువలను మన రైతులకు మరియు అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లకు అందుబాటులోకి తీసుకురావడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), డ్రోన్లు మరియు డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే మార్గాలను పరిశోధించడం. పంటను నేరుగా అమ్మడమే కాకుండా, దానికి ప్రాసెసింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా యువతకు శిక్షణ ఇవ్వడం. దీని వల్ల గతంలో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చి ISB వంటి సంస్థలతో ప్రపంచ వ్యాపారవేత్తలను ఎలాగైతే తయారు చేశారో, నేడు వ్యవసాయ రంగాన్ని కూడా అదే స్థాయిలో నిలబెట్టేందుకు ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శిఐఎస్ఏరి కూడా ఒక మైలురాయి కానుంది.నాడు ఐటీ రంగంలో వచ్చిన విప్లవం నేడు ఐదు సూత్రాల ద్వారా సాగు రంగంలో విప్లవం రాబోతోంది. ఇది రైతు కేవలం శ్రమజీవి గానే కాక, ఒక అగ్రికల్చర్ ఎంట్రప్రెన్యూర్‌గా ఎదిగేలా చేయడమే ఈ ప్రతిపాదిత యూనివర్సిటీ అసలు లక్ష్యం అని చెప్పాలి.

(ఐఎస్ఏ) లక్ష్యం అగ్రి–బిజినెస్ మేనేజ్‌మెంట్ అంటే రైతు బిడ్డ కేవలం పంట పండించడమే కాకుండా, తన పొలాన్ని ఒక కంపెనీలాగా ఎలా నిర్వహించాలి? లాభనష్టాల అంచనా ఎలా వేయాలి? అనే అంశాలపై ఇక్కడ శిక్షణ ఉంటుంది. సాగు రంగంలోకి యువతను ఆకర్షించడానికి 'అగ్రి–స్టార్టప్స్' కు ఈ యూనివర్సిటీ ఒక ఇంక్యుబేషన్ సెంటర్ లాగా పనిచేస్తుంది. రాష్ట్రంలోని ప్రతి ఎకరం భూమికి సంబంధించిన డేటాను (నేల స్వభావం, నీటి లభ్యత) విశ్లేషించి రైతులకు ముందే సూచనలు ఇచ్చే వ్యవస్థ ఇక్కడ రూపొందుతుంది.నాడు ఐ ఎస్ బి ద్వారా ప్రపంచ స్థాయి మేనేజర్లను అందించిన విజన్, నేడు ఐఎస్ఏ ద్వారా మట్టిలో మాణిక్యాలగా రైతులను, గ్లోబల్ బిజినెస్ లీడర్లుగా తీర్చిదిద్దబోతోంది. ఇది కేవలం ఒక విద్యా సంస్థ మాత్రమే కాదు, భారతీయ వ్యవసాయ భవిష్యత్తుకు ఒక దిక్సూచి కూడా నిలవనున్నది. సుస్థిర సాగు అంటే కేవలం రసాయనాలను తగ్గించడం మాత్రమే కాదు. ఇది నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, జీవ వైవిధ్యం, రైతు ఆదాయం – అన్నింటినీ సమతుల్యంగా చూసే సమగ్ర విధానం.ముఖ్యంగా వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ఈ రోజుల్లో, తక్కువ వనరులతో ఎక్కువ స్థిరమైన దిగుబడి సాధించడం సుస్థిర సాగు లక్ష్యం. రాష్ట్రంలో సుస్థిర సాగుకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రభుత్వం కూడా సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రైతులకు శిక్షణలు, ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రభుత్వం పంచ సూత్రాలను అమలు చేయడానికి ముందుకు రావడం ఆశాజనక పరిణామం. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు అత్యాధునిక వ్యవసాయం ఆవిష్కరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఏ ఐ ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతులు ఆదాయాన్నిపెంచాలని ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి లాభసాటి వ్యవసాయమే ధ్యేయంగా పనిచేస్తున్నారు సియం చంద్రబాబు.

*నీరుకొండ ప్రసాద్*

చైతన్యరథం



# ఇక వైజాగ్ 2.0

- కైలాసగిరి నుంచి భీమిలి వరకు బే సిటీ
- తీర ప్రాంతంలో స్టార్ హోటళ్లు, బీచ్ రెస్టారెంట్లు
- రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు
- పరిధిలోని బీచ్‌లు పూర్తిస్థాయిలో అభివృద్ధి
- 2032 నాటికి వాటర్ ఫ్రంట్ జిల్లాగా ప్లాన్
- కన్సల్టెంట్ల కోసం ప్రకటన జారీ చేసిన వీఎంఆర్‌డీఏ

విశాఖపట్నం(చైతన్యరథం): జిల్లాను శరవేగంతో అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్(వీఈఆర్)లో మొత్తం 49 ప్రాజెక్టులు ఉండగా వాటిలో అత్యంత ప్రధానమైనది 'వైజాగ్ బే సిటీ'. స్వర్ణాంధ్ర-2027లో భాగంగా 2032 నాటికి విశాఖను వాటర్ ఫ్రంట్ జిల్లాగా మార్చాలని నిర్ణయించారు. దీనికి ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్ తయారు చేయడానికి కన్సల్టెంట్ నియామకం కోసం వీఎంఆర్‌డీఏ మంగళవారం ప్రకటన జారీచేసింది. వీఈఆర్‌లో ఫ్లాగ్‌షిప్/యాంకర్ ప్రాజెక్టుగా 'వైజాగ్ 2.0'ను ప్రకటించారు. అందులో భాగమే వైజాగ్ బే సిటీని మియామీ సిటీలా, విశాఖను బీచ్ ఫ్రంట్ సిటీగా అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా ఐదు బీచ్‌లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారు. అందులో సాగర్‌నగర్, తొట్లకొండ, రుషికొండ, మంగమారిపేట, భీమిలి బీచ్‌లు ఉన్నాయి. మొత్తం 40 చ.కి.మీ. విస్తీర్ణంలో వైజాగ్ బే సిటీని అభివృద్ధి చేస్తారు. అందులో కైలాసగిరి నుంచి భీమిలి వరకు 25 కి.మీ. విస్తీర్ణంలో ఎక్కువ ప్రాజెక్టులు వచ్చేలా డిజైన్ చేశారు. ముఖ్యంగా తీర ప్రాంతంలో 2,500 గదులతో కూడిన స్టార్ హోటళ్లు నిర్మిస్తారు. ఇవన్నీ పర్యావరణహితంగా ఉంటాయి. ఆర్థికంగా లాభదాయకం కావడానికి పర్యాటకాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తారు. ఇప్పుడు ఉన్న రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌కు తోడుగా మరో రెండు బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తీసుకువస్తారు. అందుకు అనుగుణంగా ఆయా బీచ్‌లను పరిశుభ్రంగా పర్యాటకులకు భద్రంగా ఉండేలా తయారుచేస్తారు. కైలాసగిరి-భీమిలి మధ్య ఎక్కడికక్కడ బీచ్ రెస్టారెంట్లు, తాటి/కొబ్బరి ఆకులతో నిర్మించిన కుటీరాలు, రిసార్ట్స్‌కు అనుమతులు ఇస్తారు. విశాఖను స్మార్ట్ డిస్ట్రిక్ట్‌గా అభివృద్ధి చేస్తారు. ఫ్యూచర్ రెడీ, టెక్నాలజీ హబ్, ప్రపంచ తీర ప్రాంత నగరంగా మారుస్తారు. విదేశీ పర్యాటకులు ఇక్కడికి వస్తే కనీసం మూడు నుంచి ఐదు రోజులు ఉండి రూ.8 వేలు నుంచి రూ.12వేలు పర్యాటకం కోసం ఖర్చు చేసేలా వసతులు ఏర్పాటు చేస్తారు.

**భూముల వినియోగం కోసం కన్సల్టెంట్**
**తేజ్‌భరత్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ**

వైజాగ్ బే సిటీని 40 కి.మీ. పరిధిలో అభివృద్ధి చేయనున్నందున ఏ ప్రాంతంలో ఎటువంటి ప్రాజెక్టు ఏర్పాటుచేస్తే బాగుంటుంది? ఆయా భూములను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు? ఆర్థికంగా వెసులుబాటు తదితర అంశాలన్నీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు కన్సల్టెంట్ కోసం ఆర్‌ఎఫ్‌పీ జారీ చేశాం. 2032 నాటికి ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

# ఆత్మహత్యల రికార్డు జగన్ రెడ్డిది..

## అన్నదాతకు భరోసా చంద్రన్నది!

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం ఒక పీడకలలా మారిపోయింది. 'రైతు భరోసా' అని బోర్డులు తిప్పిన వైసీపీ నేతలు, క్షేత్రస్థాయిలో అన్నదాతల గొంతు కోశారు. జగన్ హయాంలో ఏపీని 'ఆత్మహత్యల రాజధాని'గా మార్చిన వైనాన్ని సాక్షాత్తూNCRB గణాంకాలు నెత్తీనోరూ కొట్టుకుని చెబుతుంటే, సాక్షి పత్రిక ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ, కూటమి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తుంది. అందులో వాస్తవాలకు తావులేదు. జగన్ హయాంలో దేశంలోనే ఆత్మహత్యల్లో 3వ స్థానంలో, కౌలు రైతుల మరణాల్లో 2వ స్థానంలో నిలిచింది. అబద్ధాల పునాదుల మీద వెలసిన సాక్షికి, చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న రైతు సంక్షేమం చూసి కడుపుమంట మొదలైంది.

**ఆత్మహత్యల రికార్డు జగన్ రెడ్డిది..**
**భరోసా చంద్రన్నది!**

రైతు ఆత్మహత్యల గురించి సాక్షి మాట్లాడటం అంటే 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లే'. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీ రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల మరణాల్లో 2వ స్థానంలోనిలిచినప్పుడు సాక్షి ఎడిటర్లు ఏ నిద్రలో ఉన్నారు?

చంద్రన్న మార్క్ పాలన (2014-2018)లో ఏటా ఆత్మహత్యల సంఖ్యను తగ్గిస్తూ, రైతుకు భరోసా ఇచ్చారు.జగన్ రెడ్డి వినాశక పాలన (2019-2023)ఐదేళ్లలో ఏకంగా 2,552 మందిరైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. అంటే వారానికి సగటున 11 మంది చనిపోయారు.రైతు స్వరాజ్య వేదిక వంటి సంస్థల ప్రకారం, జగన్ ఐదేళ్లలో దాదాపు 7,000 మందిరైతులు బలైపోయారు. ఈ రక్తపు మరకలను సాక్షి పత్రిక తన అబద్ధపు రాతలతో కడిగేయగలదా?

**కౌలు రైతుల పాలిట 'నరకాసురుడు' జగన్!**

సాగుకు భూమి లేని కౌలు రైతును గత జగన్ ప్రభుత్వం ఏనాడూ మనుషులుగా గుర్తించలేదు. సుమారు 16 లక్షల మంది కౌలు రైతులు ఉన్న రాష్ట్రంలో, కేవలం 2-3 లక్షల మందికి మాత్రమే అరకొరగా జజ=జ (కౌలు సాగు హక్కు పత్రాలు)ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ కార్డుల పేరుతో కాలయాపన చేస్తూ, రైతులకు బ్యాంకు రుణాలు అందకుండా చేసి, వారిని బలవంతంగా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల కోరలకు చిక్కేలా చేశారు. 64 లక్షల మందికి భరోసా ఇస్తామని చెప్పి, చివరకు 45 లక్షల మందికే పరిమితం చేసి లక్షలాది మంది కౌలు రైతులను నట్టేట ముంచారు. పెట్టుబడి అందక, పంట పండక, అప్పుల భారంతో ఉరితాడుకు వేలాడిన కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనేరెండో స్థానంలోనిలిచిందంటే అది ముమ్మాటికీవైసీపీ ప్రభుత్వ పాపపు పాలన వల్లే. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ఎక్స్‌గ్రేషియా బకాయిలను విడుదల చేస్తూనే, 'అన్నదాత సుఖీభవ'ద్వారా కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తూ చంద్రన్నకొండంత అండగా నిలుస్తున్నారు.

**కూటమి ప్రభుత్వంలో 'రైతు రాజ్యం' -**
**తగ్గిన మరణాలు!**

జూన్ 2024లో బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు గారు రైతు సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్నారు.జగన్ పాలనలో ఏటా 500 పైగా ఉన్న మరణాలు, కూటమి ప్రభుత్వం వచ్చిన గత 16 నెలల్లో కేవలం 128కితగ్గాయి. ఇది పాలనలోని చిత్తశుద్ధికి నిదర్శనం కాదా? గత వైసీపీ ప్రభుత్వం కన్నెత్తిచూడని 81 రైతు కుటుంబాలకు ఎగ్గొట్టిన బకాయిలను చెల్లించి, రూ.7లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించి చంద్రన్న అండగా నిలిచారు. 2025-26 బడ్జెట్‌లో దీని కోసమే రూ.22కోట్లు కేటాయించి, జగన్ వదిలేసిన పాపాలను కూటమి ప్రభుత్వం కడుగుతోంది.

**'అన్నదాత సుఖీభవ'.. జగన్ వంచనపైచంద్రన్న విసురు!**

జగన్ రెడ్డి 'రైతు భరోసా' అనేది ఒక పెద్ద పొలిటికల్ స్కామ్. ఏడాదికి రూ. 12,500 ఇస్తామని చెప్పి, కేంద్రం ఇచ్చే రూ. 6,000లను తన అకౌంట్‌లో వేసుకుని రైతులకు కేవలం రూ. 7,500 ఇచ్చి మోసం చేశారు. ఒక్కో రైతుకు ఐదేళ్లలోరూ. 30,000 ఎగ్గొట్టిన ఘనత జగన్ రెడ్డిది.కానీ కూటమి ప్రభుత్వం 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ'ద్వారా ఏకంగా ఏడాదికిరూ. 20,000 ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వమే రూ. 14,000 భరిస్తోంది. రాజకీయాలకు చోటులేకుండా47 లక్షల మంది రైతులకు నేరుగా నగదు జమ చేస్తూ, అప్పుల ఊబి నుంచి రైతన్ననుగట్టెక్కిస్తోంది.ఈ ఒక్క ఏడాదిలోనే రైతు సంక్షేమం కోసం అక్షరాలారూ. 8,985 కోట్లనుఖర్చు చేయడం అనేది కేవలం ఒక పథకం మాత్రమే కాదు, వ్యవసాయాన్ని మళ్లీ లాభసాటిగా మార్చాలనే చంద్రబాబు గారి ప్రభుత్వ పట్టుదలకు మరియు చిత్తశుద్ధికి నిదర్శనం. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్ననుగట్టెక్కించేందుకు, సాగును దండగ అన్న స్థితి నుంచి పండుగ చేసే దిశగా అడుగులు వేస్తూ.. రికార్డు స్థాయిలో నిధులను విడుదల చేసి అన్నదాతకు నిజమైన 'సుఖీభవ' అర్థాన్ని ఈ కూటమి ప్రభుత్వం చాటిచెప్పింది

**ధాన్యం సేకరణలో రికార్డు చరిత్ర.. జగన్ రెడ్డి పాపపు బకాయిల 'శుద్ధి'!**

ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వకుండా నెలల తరబడి ఏడిపించడం జగన్ రెడ్డి నైజం. రైతు కష్టాన్ని తన సొంత ప్రచారానికి వాడుకున్న గత ప్రభుత్వం, అన్నదాతలకు అక్షరాలారూ. 1,674.47 కోట్ల బకాయిలనుపెట్టి నట్టేట ముంచింది. అయితే, చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఆ పాత బాకీలన్నింటినీ వెంటనే చెల్లించి రైతులకు ఊరటనిచ్చింది. 2024-25లో 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిరూ. 13,000 కోట్లుజమ చేయగా, 2025-26 సంవత్సరానికి గాను 17 మార్చి 2026 నాటికి 7,63,656 మంది రైతుల ఖాతాల్లోరూ. 11,174 కోట్లుజమ చేసి ధాన్యం కొనుగోళ్లలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఒకే రోజు రికార్డు స్థాయిలోరూ. 9,740 కోట్లనగదును విడుదల చేయడమే కాకుండా, అందులో 55 శాతం నిధులను కేవలం 8 గంటల వ్యవధిలోనేరైతుల ఖాతాల్లోకి చేర్చి 'సాక్షి' అబద్ధపు రాతల నోళ్లు మూయించింది ఈ కూటమి ప్రభుత్వం.

**జగన్ మార్క్ 'భూ దోపిడీ'కి చెక్!**

జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్' అనేది రైతులకు మేలు చేసే చట్టం కాదు, అది వారి ఆస్తులకు పెట్టిన 'యమపాశం'. భూములపై సర్వహక్కులు రైతులకు కాకుండా, ప్రభుత్వ నియమిత అధికారుల చేతుల్లో పెట్టేలా ఈ చట్టాన్ని రూపొందించారు. దీనివల్ల సివిల్ కోర్టుల పరిధిని తగ్గించి, భూ వివాదాల పరిష్కారానికి రైతులు నేరుగా హైకోర్టుకు వెళ్లాలనే నిబంధన పెట్టి సామాన్య రైతును కోర్టుల చుట్టూ తిరిగేలా చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటో వేయించుకుని 'భూమి నాదే' అన్నట్లుగా ప్రవర్తించిన జగన్ రెడ్డి అహంకారాన్ని గమనించిన ప్రజలు, ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటో ముద్రించుకోవడం కోసం అక్షరాలారూ. 15 కోట్లకు పైగాప్రజా ధనాన్ని వృథా చేశారు. సర్వే రాళ్లపై తన బొమ్మలు చెక్కించుకోవడానికి వందల కోట్లు తగలేసి, అన్నదాతల ఆస్తులపై హక్కుల కంటే తన వ్యక్తిగత ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు గారు ఈ 'నల్ల చట్టాన్ని' రద్దు చేసి, రైతుల భూములకు మళ్లీ భద్రత కల్పించారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకతను పునరుద్ధరించి, భూములపై హక్కు మళ్లీ రైతులకే దక్కేలా రాజముద్రతో పాస్ పుస్తకాలను పంపిణీ చేసి రైతుకు భరోసా కల్పించారు.

**ఆర్బీకేల పేరుతో దోపిడీ: వైసీపీ నేతల విత్తన దందా!**

రైతులకు సేవ చేస్తామంటూ ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను (=దీఖ) వైసీపీ నేతలు తమ సొంత 'కలెక్షన్ సెంటర్లు'గా మార్చుకున్నారు. విత్తనాలు, ఎరువుల పంపిణీలో పారదర్శకతను తుంగలో తొక్కి, నాణ్యత లేని విత్తనాలను రైతులకు అంటగట్టి వేల కోట్లు గడించారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటూ అన్నదాతను నిలువునా ముంచారు. నాణ్యమైన పురుగుమందులు అందక పంటలు దెబ్బతిన్నా పట్టించుకోని నాటి పాలకులు, కేవలం కమీషన్ల కోసమే పనిచేశారు. ఆర్బీకేల ద్వారా జరిగిన ఈ విత్తన దందా వల్ల వేలాది మంది రైతులు సాగు వ్యయం పెరిగి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. నేడు కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ, నాణ్యమైన విత్తనాలు , ఎరువులను ఎటువంటి సిఫార్సులు లేకుండా నేరుగా రైతులకు అందేలా చర్యలు తీసుకుంటోంది.

**సాక్షికి కొన్ని సూటి ప్రశ్నలు -**
**వైకాపా సమాధానం చెప్పగలదా?**

1. జగన్ రెడ్డి హయాంలో ఏపీ ఆత్మహత్యల్లో దేశంలోనేటాప్-3 లో ఎందుకు ఉంది? అప్పుడు మీ సాక్షి పత్రికకు రైతుల ఆర్తనాదాలు వినబడలేదా?
2. ధరల స్థిరీకరణ నిధి కింద రూ. 7,500 కోట్లు కేటాయించి, కేవలం రూ. 880 కోట్లు మాత్రమే ఎందుకు ఖర్చు చేశారు? మిగిలిన డబ్బు ఏ తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్ళింది?
3. 64 లక్షల మందికి ఇస్తామన్న భరోసాను 45 లక్షల మందికి ఎందుకు కుదించారు? మిగిలిన 19 లక్షల మంది రైతులు మీకు ఓటు వేయలేదనా?
4. చంద్రబాబు గారు వచ్చిన 16 నెలల్లోనే ఆత్మహత్యలు భారీగా ఎందుకు తగ్గాయి? మీ పాలనలో ఉన్న 'వినాశకర' ఆలోచనలు ఇక్కడ లేవు కాబట్టే కదా!

రైతును రాజును చేస్తామని ప్రగల్భాలు పలికి, అన్నదాతలను అప్పుల ఊబిలోకి నెట్టి స్మశానాలకు పంపిన రక్తచరిత్ర జగన్ రెడ్డిది. కానీ, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, చావు అంచుల్లో ఉన్న రైతు కుటుంబాలకు 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాలతో ప్రాణవాయువు అందిస్తోంది. సాక్షి పత్రిక ఎన్ని అబద్ధపు కథనాలు అల్లినా, వాస్తవ గణాంకాల ముందు ఆ పార్టీ పాపపు రాతలకు తావులేదు. ముమ్మాటికీ జగన్ పాలన రైతులకు ఒక 'యమపాశం' అయితే.. చంద్రన్న పాలన అన్నదాతల పాలిట ఒక 'అక్షయ పాత్ర'!

ఏ. నిర్మలాజ్యోతి, అనలిస్ట్(టీడీపీ నాలెడ్జ్ సెంటర్)

# మూడో బిడ్డను కన్న తల్లిదండ్రులకు
## ఎంపీ కలిశెట్టి ప్రోత్సాహకం



విజయనగరం (చైతన్యరథం): ఆడపిల్లల అభ్యున్నతి, భద్రతకై రాష్ట్రంలో సంతనోత్పత్తి రేటు పెంచేదిశగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వ్యక్తిగతంగా తన దాతృత్వంతో నిఖిలా నాయుడు కలిశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడో బిడ్డను కన్న తల్లిదండ్రులకు ప్రోత్సాహకం అందజేశారు. గజపతినగరం నియోజకవర్గం, బొండపల్లి మండలం, ఒంపిల్లి గ్రామానికి చెందిన గొర్లె సంతోష్, పైడిరాజు దంపతులు మూడవ సంతానంగా మగ బిడ్డకు జన్మనివ్వడంతో విషయం తెలుసుకున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యక్తిగత స్కీం కింద దంపతులిద్దరికీ ప్రోత్సాహకంగా ఆవు, దూడను బహుకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, బొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు రాపాక అచ్చం నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కోరాడ కృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బొజ్జి రాజు, మహిళా అధ్యక్షురాలు ముందేటి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు ప్రతిరూపం బ్రహ్మకుమారీస్



విశాఖపట్నం (చైతన్యరథం): సమాజ సేవలో ప్రజాపిత బ్రహ్మకుమారీలు నిరంతరం విశేష సేవలు అందిస్తున్నారని, వారు సేవలకు ప్రతిరూపమని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ కొనియాడారు. బుధవారం స్థానిక దాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్‌లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఉగాది సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... అన్ని పండుగలు నిర్వహించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను బ్రహ్మకుమారీస్ ఎన్నో చేపడుతూ పలు సంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది అందరి జీవితాల్లోనూ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అలాగే ఉగాది నేపథ్యంలో పలువురు ప్రముఖులను సత్కరించుకోవడం కూడా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకురాలు ప్రజాపిత బ్రహ్మకుమారి బీకే రామేశ్వరి మాట్లాడుతూ... ఉగాది నుంచే తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. అందుకే ఉగాది పచ్చడిలో కూడా తీపి.. కారం.. చేదు.. వగరు అన్నీ కూడా సమపాళ్లలో ఉంటాయన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్‌పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల మరియు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి స్వయంగా భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచి, పరిశుభ్రత, పోషక విలువలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం స్కీం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు చదువుపై ఆసక్తి పెంచేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం (చైతన్యరథం): దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించే “దివ్యాంగ శక్తి” పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. గత ఏడాది డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని కేవలం మూడు నెలల్లోనే నెరవేర్చిందని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. ఈ ‘దివ్యాంగ శక్తి’ పథకం ద్వారా 40 శాతం లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులందరికీ నేటి నుంచి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని ఆయన వివరించారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో నడిచే సిటీ ఆర్డినరీ బస్సులలో కూడా ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. అయితే నాన్-స్టాప్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, మరియు అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులలో మాత్రం ఇప్పటి వరకు ఉన్న 50 శాతం రాయితీ యధాతథంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది దివ్యాంగులు ఉండగా, ప్రస్తుతం కేవలం 2 లక్షల మంది మాత్రమే ఆర్టీసీ పాస్ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారని, ఈ కొత్త ఉచిత ప్రయాణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ కోరారు. ఉచిత రవాణా సదుపాయంతో పాటు దివ్యాంగుల కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్ కింద ప్రకటించిన దివ్యాంగ శక్తి పథకాన్ని పార్వతీపురంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారం ప్రారంభించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సాయం సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వం కూటమి ప్రభుత్వం దివ్యాంగుల కోసం అనేక కార్యక్రమాల అమలు చేస్తోందని తెలిపారు. వీటిలో భాగంగా 3000 పెన్షన్ మొత్తాన్ని 6000 కు, 5000 పెన్షన్ మొత్తాన్ని పదివేలకు, 10000 పెన్షన్ మొత్తాన్ని 15 వేలకు పెంచి దేశంలో ఎక్కడా లేనివిధంగా దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వెల్లడించారు. అలాగే ఉద్యోగ, విద్యా అవకాశాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పిస్తున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దివ్యాంగుల కోసం విశాఖలో త్వరలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ రానందని తెలియజేశారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం త్వరలో బ్యాక్లాగ్ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుంటుందన్నారు.

# కొత్తపేటలో ‘దివ్యాంగ శక్తి’ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ‘దివ్యాంగ శక్తి’ పథకాన్ని కొత్తపేట పాత బస్టాండ్ వద్ద స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు, ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి ఘనంగా ప్రారంభించారు. ఈ పథకం కింద దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం, వారు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి టికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి నేరుగా కొత్తపేట మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులతో వారు ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి ప్రజాప్రతినిధులు భోజనం చేశారు.

# కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పక్షపాతి : ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు



బాపట్ల (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘దివ్యాంగ శక్తి’ పథకాన్ని బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘనంగా ప్రారంభించారు. దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పథకాన్ని ప్రారంభించిన అనంతరం, ఎమ్మెల్యే బాపట్ల బస్టాండ్ నుంచి దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బాపట్ల నుండి పిట్లలవానిపాలెం వరకు ప్రయాణించిన ఆయన, బస్సులో దివ్యాంగుల పక్కన కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ప్రయాణం సాగించడం అక్కడి వారిని ఆకట్టుకుంది. తొలుత బాపట్ల పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, దివ్యాంగుల కోసం కేటాయించిన బస్సును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మంగళగిరి నుండి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ప్రయాణించి ఈ పథకానికి అంకురార్పణ చేశారు. వారి స్ఫూర్తితోనే బాపట్లలో కూడా తాము కూడా ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాం. దివ్యాంగుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. వారికి సామాజిక భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పించేందుకే ఈ ‘దివ్యాంగ శక్తి’ పథకాన్ని ఈరోజే ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పథకాన్ని ప్రారంభించిన అనంతరం, ఎమ్మెల్యే సామాన్యుడిలా దివ్యాంగులతో కలిసి బాపట్ల నుంచి పిట్లవానిపాలెం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణ పొడవునా దివ్యాంగుల పక్కన కూర్చుని, వారి సాధకబాధకాలను, ప్రభుత్వం నుంచి వారు ఆశిస్తున్న సాయం గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి : వరపుల సత్యప్రభ



ప్రత్తిపాడు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని బుధవారం ఏలేశ్వరంలోని ఆర్టీసీ బస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఇంద్రధనస్సు పేరిట ప్రకటించిన దివ్యాంగుల ఉచిత బస్సు హామీను 3 నెలల వ్యవదిలోనే అమలు చేసారని మొదటి నుండి దివ్యాంగుల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా మా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలియజేశారు. ఇంతకు ముందే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే దివ్యాంగులు కూడా ఈ ఉచిత బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకంపై దివ్యాంగులను వారి అభిప్రాయం కోరగా దివ్యాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడమే కాకుండా తోడుగా వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ ఇస్తున్నందుకు మేమంతా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సాగులో మెళకువలు నేర్చుకుందాం... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుందాం

● రైతులకు సూచించిన ఎమ్మెల్యే చింతమనేని



దెందులూరు (చైతన్యరథం): రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం దెందులూరు మండలం, దెందులూరు గ్రామంలో పర్యటించి రైతులకు కూటమి ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలను స్వయంగా వివరించి రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, రైతు సమస్యలను పరిష్కరించి రైతుల సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ. 20వేల రూపాయలను పెట్టుబడి సాయంగా అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుందని అన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ఆయన సత్తెనపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... రాష్ట్రంలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సదుపాయం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు స్త్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, వీటిలో దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణం వర్తింపజేయడం జరిగిందన్నారు. 40 శాతం, అంతకంటే ఎక్కువ శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని, హామీ ఇచ్చిన రెండు నెలల్లోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ పథకం అమలుతో రాష్ట్రంలోని 11 లక్షల మంది దివ్యాంగులకు లబ్ధి కలుగుతోందని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉగాది కానుక 'దివ్యాంగ శక్తి' పథకం

మైలవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డిపోలో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు బుధవారం ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం నుంచి గొల్లపూడి వరకు దివ్యాంగులతో కలసి బస్సు ప్రయాణం చేశారు. గొల్లపూడిలో దివ్యంగులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు దివ్యంగులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ముందుగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వయంగా బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... గత ఏడాది డిసెంబరు 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో దాదాపు లక్ష మందికి లబ్ధి కలుగుతుండగా, సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో నిర్లక్ష్యానికి తావు లేదు : ఎమ్మెల్యే తంగిరాల



నందిగామ (చైతన్యరథం): నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో బుధవారం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, గ్రామ సర్పంచ్ మరియు కూటమి నేతలతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన వసతి సదుపాయాలను స్వయంగా పరిశీలించిన ఆమె, చిన్నారులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, మెనూ విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, పిల్లలకు అందించే ఆహారం పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. మెనూ అమలులో ఎటువంటి లోపాలు ఉండకూడదని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పిల్లల ఆరోగ్యం కూడా ముఖ్యమని పేర్కొన్న తంగిరాల సౌమ్య, ఈ అంశాలపై తాను నిరంతరం పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. ఎటువంటి అలసత్వాన్ని సహించబోమని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యం నింపేలా సంక్షేమం అమలు

● 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




రాజమహేంద్రవరం (చైతన్యరథం): విభిన్న ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జి అత్తి సత్యనారాయణ తదితరులతో కలిసి బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్ ఎల్ సి సోము వీర్రాజులు విభిన్న ప్రతిభావంతులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... విభిన్న ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులతో పాటు వారి వెంట వచ్చే సహాయకులకు ఆర్టీసీ బస్సుల్లో గుర్తించిన కేటగిరీలలో 50 శాతం టికెట్ రాయితీ కల్పించినట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సాధికారతకు అవసరమైన శారీరక, వైద్య, ఆర్థిక తదితర రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన దివ్యాంగులకు రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉపాధి రుణాలు, సబ్సిడీపై త్రిచక్ర వాహనాలు తదితర సహాయాలను అందిస్తూ సమాజంలో వారిపై ఉన్న అవరోధాలను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.... దివ్యాంగుల సంక్షేమం, గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా వారి జీవితాల్లో భరోసా నింపుతోందని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి



ఏలూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బడేటి చంటి కోరారు. బుధవారం ఏలూరు పట్టణంలోని నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే చంటి మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ సహాయంతో పాటు తన వంతుగా చేయూతను అందించాలన్న లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఏలూరు ఆశ్రమ ఆస్పత్రి వైద్యులు ఈ వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

## అర్చకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● ప్రభుత్వాన్ని కోరిన ఏపీ అర్చక సేవా సంఘం ప్రతినిధులు



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం విస్మరించిన అర్చకుల సంక్షేమ పథకాలను, దీర్ఘకాలిక సమస్యలు వెంటనే కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ అర్చక సేవా సంఘం ప్రతినిధులు కోరారు. గుంటూరులో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వేంకట రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ... అర్చకుల వంశపారంపర్య హక్కులు అమలు, సంక్షేమ పథకాల అమలు, సర్వీస్ ఈనాం భూములున్న అర్చకులకు రెవెన్యూ రికార్డ్ లో పేర్లు నమోదు, వేతన అర్చకులకు 65 A అమలు ద్వారా ట్రెజరి జీతాలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా శ్రీ పరాభవనామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆమంచి రవికుమార్, గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు, పరాశరం జగన్మోహన్, దీవి శేషుబాబు, నందివెలుగు శేషగిరిరావు, యనమదల ఆంజనేయులు, పెద్దింటి పణి రాజేంద్ర కుమార్, బృందావనం గోపీచంద్, వడ్డమాను రమణాచార్య, మేడూరి శ్రీనివాసమూర్తి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ‘దివ్యాంగులకు’ సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**◆దివ్యాంగులకు భరోసాగా ఉంటూ... గుడివాడలో వారి అభ్యున్నతికి సహకరిస్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. ‘దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్‌లోని జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే రాము దివ్యాంగులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖాముఖిగా మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. సమావేశం ముగిసిన అనంతరం దివ్యాంగులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించిన ఎమ్మెల్యే రాము వారితో కలిసి భోజనం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తుందా అని ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న దివ్యాంగులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము అన్నారు. ‘దివ్యాంగ శక్తి’ పథకం రాష్ట్రంలోని దివ్యాంగులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని వారికి ఎంతో లబ్ధి కలుగుతుందన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని ఎమ్మెల్యే రాము గుర్తు చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : భాష్యం



పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అమరావతిలో జరిగిన సమావేశంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొని వివిధ శాఖల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే, తాగునీరు, రహదారులు, విద్యుత్, వ్యవసాయం వంటి ప్రజలకు అత్యంత అవసరమైన అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆలస్యం సహించబోమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రభుత్వం సంకల్పించిన లక్ష్యాలను సాధించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**◆ రూ.10 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత**



పొన్నూరు (చైతన్యరథం): పట్టణంలోని నిడుబ్రోలు గ్రామానికి చెందిన వీరమాచినేని రమ్యశ్రీ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అవసరమైన నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులు పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ని సంప్రదించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.10 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించగా, ఆ పత్రాన్ని బుధవారం రమ్యశ్రీ భర్త అవినాష్‌కు స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా రమ్యశ్రీ భర్త అవినాష్ మాట్లాడుతూ... ప్రజలకు ఏ విధమైన కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందించే నాయకుడు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ అని అన్నారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారం చూపడంలో ఆయన ముందుంటారని తెలిపారు. అలాంటి నాయకుడి నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టమని పేర్కొన్నారు. రమ్యశ్రీ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం ద్వారా చికిత్స కొనసాగించడానికి ఎంతో ఉపశమనం లభించిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిడుబ్రోలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆత్మాభిమానానికి బాసటగా ప్రభుత్వం

**◆చిలకలూరిపేటలో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



చిలకలూరిపేట (చైతన్యరథం): దివ్యాంగశక్తి పథకం ప్రారంభంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల ఆత్మాభిమానానికి, ఆర్థిక స్థిరత్వానికి బాసటగా నిలిచారని ప్రత్తిపాటి తెలిపారు. సమాజ ప్రగతిలో దివ్యాంగులకు సమాన అవకాశాలు లభించాలన్న లక్ష్యంతోనే కూటమిప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమినాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్వయంగా ఆర్టీసీ టిక్కెట్లు అందించి, వారితో కలిసి బస్సులో ప్రయాణించిన ప్రత్తిపాటి.. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.

**21 రకాల వైకల్య సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం అండగా నిలిచింది..**

గత ప్రభుత్వం వైకల్యాన్ని కూడా తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొని, దివ్యాంగులను అవమానించిందని ప్రత్తిపాటి చెప్పారు. కానీ నేడు కూటమిప్రభుత్వం 40 శాతం వైకల్యమున్న ప్రతి దివ్యాంగుడు/రాలికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. 21 రకాల వైకల్యాలతో బాధపడే దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.

**త్వరలోనే 3,500 కొత్త దివ్యాంగ పింఛన్ల మంజూరు**

త్వరలోనే నియోజకవర్గంలో 3,500 మంది దివ్యాంగులకు కొత్తపింఛన్లు మంజూరు కానున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం.. సంతోషం కోసం చంద్రబాబు ఆలోచించినంతగా నాడు.. నేడు.. రేపు ఎప్పుడూ ఎవరూ ఆలోచించలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా బుధవారం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో జరిగిన వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు పాల్గొని పర్యటించారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతుల ఇళ్లకు వెళ్లి ఆయన స్వయంగా మాట్లాడారు. రైతులతో ముచ్చటిస్తూ కూటమి ప్రభుత్వం రైతాంగం కోసం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు రైతులకు ఏ విధంగా అందుతున్నాయో రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అన్నదాతల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, రైతులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు బస్ స్టాండ్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే “దివ్యాంగ శక్తి” పథకానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో స్వాగతించదగ్గ విషయమని, టీడీపీ ప్రభుత్వం ఎప్పటి నుంచో బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సాధికారత కోసం కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 12 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, వారి ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛాయుత జీవనం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా “ఇంద్రధనస్సు” పేరిట ఏడు సంక్షేమ పథకాలను ప్రకటించారని తెలిపారు. ఆ హామీల్లో భాగంగానే కేవలం రెండు మూడు నెలల్లోనే “దివ్యాంగ శక్తి” ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# దివ్యాంగ శక్తి పథకం అమలు చారిత్రాత్మకం : ఎమ్మెల్యే నక్కా



వేమూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న “దివ్యాంగ శక్తి” కార్యక్రమంలో భాగంగా, ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. మంగళగిరిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని ప్రారంభించగా, అనంతరం వేమూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఈ కార్యక్రమాన్ని స్థానికంగా అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ పథకం ద్వారా వారి దైనందిన జీవితంలో కీలకమైన మార్పు రానుందని పేర్కొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న కూటమి ప్రభుత్వం

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం ప్రారంభించిన ‘దివ్యాంగ శక్తి’ పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగుల పింఛన్ ఇస్తున్న రాష్ట్రం మనదేనని గుర్తు చేశారు. ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సులలో ఉచితంగా ప్రయాణించ వచ్చున్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని చైర్మన్ డేగల ప్రభాకర్ గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి యేటా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించేలా చేశామన్నారు. దివ్యాంగుల కోసం టీడీపీ అమలుచేసిన ప్రత్యేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు.

చైతన్యరథం
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సందర్భంగా ఒంగోలులో బస్టాండ్‌లో దివ్యాంగ శక్తీ పధకంను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, కలెక్టర్ పి. రాజా బాబుతో కలిసి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు బీఎన్ జయ్ కుమార్ ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): పట్టణంలోని 18 వ వార్డులో జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలను బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై ఆప్యాయంగా ఆత్మీయంగా వారిని పలకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న భోజనం నాణ్యత రుచి సరఫరా విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యంగా పరిశుభ్రంగా ఉండేలాగా పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థుల పౌష్టికాహారం అందజేయడం వల్ల వారికి మంచి ఆరోగ్యం ఉంటుందని తద్వారా విద్యలో వాళ్ళు రాణిస్తారని అందుకే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిరంతరం పాఠశాలల పనితీరును పర్యవేక్షిస్తూ ప్రతి పాఠశాలను మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించాలని ఆదేశించారని డాక్టర్ లక్ష్మీ వివరించారు. అదే స్ఫూర్తితో ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రభుత్వం అందిస్తున్న వసతులు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పరిశుభ్రత, తాగునీరు తదితర అంశాలపై శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ కౌన్సిలర్ నారపుశెట్టి ధనలక్ష్మి, బూత్ ఇంచార్జ్ నారపుశెట్టి శ్రీను, నారపుశెట్టి శ్రీరామ్ స్థానిక నాయకులు ఉన్నారు.



# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంపై సమీక్ష

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో 27 కోట్ల రూపాయలతో 240 పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో క్లస్టర్ ఇంచార్జ్‌లు కార్పొరేషన్ అధికారులతో సన్నాహక సమావేశాన్ని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిర్వహించారు. ఈ నెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు 23వ డివిజన్, పడారుపల్లిలో జరిగే 27 కోట్ల రూపాయలతో 240 పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొంటారు. ఈ నెల 22వ తేదీన జరగనున్న 240 అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలు అందరూ భాగ్యస్వాములు అయ్యి ఈ మహోత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





# అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

## పాల్గొన్న కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ

నెల్లూరు (చైతన్యరథం): పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనతో నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలకు గర్భిణలకు, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పంపిణీ సక్రమంగా జరుగుతోందా లేదా అని ఆయన స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం నాణ్యతను ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ సేవల వినియోగంలో గానీ, పౌష్టికాహారం విషయంలో గానీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరిస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చెంగయ్య, సెక్రెటరీ చెన్నూరు గిరిధర్, అంగన్వాడి ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర, మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఉమ్మెనహి బేగం, దీూజ రామిశెట్టి గిరిబాబు, రమేష్, స్థానిక నాయకులు అంగన్వాడీ సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు.



అనంతపురములో వికలాంగుల ఉచిత బస్సు పథకాన్ని ఎమ్మెల్యేలు దగ్గుపాటి, బండారు శ్రావణి, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు.

కటారుపల్లి శ్రీ యోగివేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కదిరి కందికుంట వెంకటప్రసాద్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అక్కడ మధ్యాహ్న భోజనం ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



# ముస్లింలకు ఎన్ఆర్ఐ టీడీపీ నేత రఫీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి



కంభం (చైతన్యరథం): రంజాన్ సందర్భంగా ఖతార్ ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యుడు సయ్యద్ రఫీ ఆధ్వర్యంలో కంభం పట్టణ రైల్వేస్టేషన్ సమీపంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి తోఫా అందజేశారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఎమ్మెల్యే ఆహార పదార్థాలను వడ్డించారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు గోన చెన్నకేశవులు, కంభం ఎంపీపీ తోట శ్రీను, జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, స్థానిక నాయకులు బిజ్జల కిషోర్, మౌలానా యాసిన్, సత్తార్ (మసీదు ప్రెసిడెంట్), సయ్యద్ సైన్, సయ్యద్ ఉస్మాన్, షేక్ ఫయాజ్ (ఐటీడీపీ), షేక్ ఇర్ఫాన్, అర్షద్, గౌస్, మాజీ ఎంపీపీ కొత్తపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ ఖాదర్ హుసేన్, టీడీపీ కంభం మండల శాఖ అధ్యక్షుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాఠశాలల్లో పిల్లలకు ఇబ్బంది రానివ్వద్దు

## కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం విద్య కోసం ఖర్చు చేస్తోందని.. అలాంటి సమయంలో ఫలితాలు కూడా అలానే ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో ప్రహరీ గోడ వద్ద నుంచి అన్ని అంశాలు పరిశీలిస్తూ లోపలికి వెళ్లారు. విద్యార్థుల యూనిఫాం, తరగతి గదులు, పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, వంట గది, స్టోర్ రూం వంటివి నిశితంగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థుల కందిస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" నాణ్యతను చూశారు. భోజనం రుచి చూసి, పిల్లలకు స్వయంగా తానే వడ్డించారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు. భోజనం ప్రతిరోజు ఇలానే ఉంటుందా.. లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్నది ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం పై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటగది, స్టోర్ రూమ్, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్ ఇతర సిబ్బందికి సూచించారు. అదే సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సమస్యల గురించి చర్చించారు. పాఠశాలలో మంచి నీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, నీటి కోసం కొత్తగా బోర్ వేయించాలని, విద్యార్థులకు ఆటస్థలం మంజూరు చేయించాలని, ప్రస్తుతం ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, అలాగే పాఠశాలలోని గదుల గోడలకు రంగులు వేయించాలని కోరారు. కచ్చితంగా వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం 1కోటి 25 లక్షల ఎస్సెస్ఏ నిధులతో నిర్మిస్తున్న కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులను పరిశీలించారు. పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.



# వ్యవసాయ విద్యుత్ నాణ్యతపై సమీక్ష

## బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖామంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్, ఇతర అధికారులతో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖామంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని విద్యుత్ సరఫరా పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా రైతులకు అందుతున్న విద్యుత్ సరఫరా నాణ్యతపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ట్రాన్స్‌ఫార్మర్లపై పెరుగుతున్న లోడ్, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి వేగం, గ్రామాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. తక్కువ వోల్టేజ్, ఓవర్‌లోడ్ సమస్యలు, పాడైన విద్యుత్ లైన్ల మరమ్మతులు, కొత్త లైన్ల ఏర్పాటు అవసరం వంటి కీలక విషయాలను చర్చించారు.

రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించే విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని మంత్రి సవిత సూచించారు.

### ముస్లిం సోదరుల

# క్రమశిక్షణకు రంజాన్ మాసం నిదర్శనం

## ఇఫ్తార్ విందు సందర్భంగా పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): ముస్లిం సోదరుల క్రమశిక్షణకు రంజాన్ మాసం ఒక నిదర్శనమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం పేరూరు లోని ఉమర్ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శ్రీ రామ్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పండ్లు అందజేసి వారితో దీక్షలు విరమింపజేశారు. ఆ తర్వాత వారికి స్వయంగా శ్రీరామ్ భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ నెల రోజుల పాటు ఎంతో కఠోర ఉపవాస దీక్షలు చేయడం సామాన్యమైన విషయం కాదని అభిప్రాయపడ్డారు. దైవచింతన, సేవాగుణం, క్రమశిక్షణ రంజాన్ యొక్క అసలైన మూల సూత్రాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి ముస్లింల పక్షపాతిగా ఉందన్నారు. వారికి ఇప్పటికే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందని శ్రీరామ్ తెలిపారు.



# వికలాంగుల ఉచితబస్సు పథకం ప్రారంభం

పుట్టపర్తి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులతో రిబ్బన్ కటింగ్ చేయించి జండా ఊపి ఉచిత బస్సు పథకాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత టెక్స్టైల్స్ శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకట్ రాముడు రాష్ట్ర కార్పొరేషన్ లో డైరెక్టర్లు రెవిన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ పెనుకొండ తాసిల్దార్ స్వాతి, బీజేపీ తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

### పుట్టపర్తిలో ....

దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించిన అనంతరం పుట్టపర్తి బస్టాండ్ నుంచి దివ్యాంగులతో కలిసి బుక్కపట్నం, కొత్త చెరువు మీదుగా పుట్టపర్తికి బస్సులో ప్రయాణం చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ మోసెస్, డిప్యూటీ ఇంజినీర్లు చంద్రనాయక్, జ్యోత్స్న, శేషగిరి, ఐదు మండలాల అసిస్టెంట్ ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.



# మడకశిర మునిసిపల్ కౌన్సిలర్లకు సన్మానం

## పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం): మడకశిర మున్సిపాలిటీ పాలకవర్గం కాలపరిమితి ముగిసిన సందర్భంగా మడకశిర అభివృద్ధి కోసం పనిచేసిన మున్సిపల్ కౌన్సిలర్లను స్థానిక ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఘనంగా సత్కరించారు. మడకశిర మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మానసభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లకు శాలువాలు కప్పి, పూలదండ వేసి, జ్ఞాపికలు బహూకరించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, మడకశిర నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మడకశిర పట్టణాభివృద్ధికి పాలకవర్గం చేసిన సేవ కొనియాడదగినదన్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న మడకశిరను అంచెలంచెలుగా అభివృద్ధిలోకి తీసుకొస్తున్నామన్నారు. కేవలం 20నెలల కూటమి పాలనలోనే నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాం. భవిష్యత్తులోనూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు మడకశిర పట్టణాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వామ్యం కావాలన్నారు. మడకశిర భావిపౌరులకు బంగారు భవిష్యత్తును అందించేందుకు సహాయసహకారాలు అందించాలని ఎమ్మెస్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, వైస్ చైర్మన్ ప్రభావతి, మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, కౌన్సిలర్లు, వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

తెలుగు సాహితీ పరిమళాలు వెదజల్లుతున్న

# వంగూరి ఫౌండేషన్

## "31వ ఉగాది ఉత్తమ రచనల పోటీ" ఫలితాలు విడుదల

**అమెరికా:** ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాషా సాహిత్యాల పరిమళాలను వెదజల్లుతున్న ప్రముఖ సంస్థ వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది (మార్చి 19)ని పురస్కరించుకుని నిర్వహించిన 31వ ఉగాది ఉత్తమ రచనల పోటీ ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. ముందుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ సంస్థ ప్రతినిధులు శాయి రాచకొండ, దీప్తి పెండ్యాల, విన్నకోట రవిశంకర్, వంగూరి చిట్టెన్‌రాజు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది పోటీలకు అపూర్వ స్పందన లభించిందని, వందలాది మంది రచయితలు తమ సృజనాత్మకతను చాటుకున్నారని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

**ప్రపంచవ్యాప్త భాగస్వామ్యం:** ఈ పోటీల్లో కేవలం అమెరికా నుంచే కాకుండా కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణ ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాలతో పాటు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి లబ్ధప్రతిష్టులైన రచయితలు, వందలాది మంది ఉత్సాహవంతులు పాల్గొన్నారు.

ప్రచురణ వివరాలు: బహుమతి పొందిన రచనలతో పాటు ప్రచురణకు అర్హమైన ఇతర రచనలను ప్రఖ్యాత అంతర్జాల పత్రిక 'కౌముది.నెట్' (Kaumudi.net)లో వారి నిర్ణయానుగుణంగా ప్రచురిస్తారు. పోటీకి పంపిన అన్ని రచనలపై పూర్తి హక్కులు ఆయా రచయితలకే ఉంటాయని సంస్థ స్పష్టం చేసింది.

### విజేతలు వీరే...

### ఉత్తమ కథానిక విభాగం

'మునక' – సుంకోజు దేవేంద్రాచారి, కడప, భారతదేశం
(200 డాలర్లు నగదు పారితోషికం, ప్రశంసాపత్రం)
'అటానమస్‌ఏజెంట్'– డాక్టర్ కె.గీత– Morgan Hill, CA, USA
(200 డాలర్లు నగదు పారితోషికం, ప్రశంసాపత్రం)
'చచ్చేంత ప్రేమ!'– సుగుణారావు, విశాఖపట్నం, భారతదేశం
(ప్రశంసా పత్రం)
'రాజయోగిని ఊర్మిళ'– డాక్టర్ సీఎస్‌జీ కృష్ణమాచార్యులు, పుదుచ్చేరి, భారతదేశం (ప్రశంసా పత్రం)
'కొన్ని సమయాల్లో కొందరు మనుషులు' – దేశరాజు, హైదరాబాద్
(ప్రశంసా పత్రం)

### ఉత్తమ కవితా విభాగం

"పునరపి" – ర్యాలి ప్రసాద్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం
(200 డాలర్లు నగదు పారితోషికం, ప్రశంసాపత్రం)
'వెళ్ళిపోయిన మేఘం' – పరకపల్లి యాదగిరి–సిద్ధిపేట, తెలంగాణ, భారతదేశం
(200 డాలర్లు నగదు పారితోషికం, ప్రశంసాపత్రం)
'భ్రమ– విభ్రమ'– గుడిపాటి వెంకట హేమలత, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, భారతదేశం (ప్రశంసా పత్రం)
'కృత్రిమ మేథ' – సతీష్ గొల్లపూడి, Christ Church, New Zealand
(ప్రశంసా పత్రం)

### "మొట్టమొదటి రచనా విభాగం" 19వసారి పోటీ

#### "నా మొట్టమొదటి కథ" విభాగం

'ప్రజ్ఞా నిధి'– పృథ్వీ భరద్వాజ్, దుబాయ్, United Arab Emirates
($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)
రంగుటద్దాలు – బుద్ధవరపు సూర్యకుమారి, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం (ప్రశంసా పత్రం)
నంది తల తిప్పింది– ఇప్పిలి మధు, విజయనగరం, ఆంధ్రప్రదేశ్, భారతదేశం
(ప్రశంసా పత్రం)

#### "నా మొట్టమొదటి కవిత" విభాగం

'అర్ధరాత్రి సూర్యుడు' – చిందం రమేశ్, జగిత్యాల జిల్లా, తెలంగాణ
($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)
'కలం సాక్షిగా' – సూర్యప్రకాష్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ (ప్రశంసా పత్రం)
'జీవితకాలం ముప్పై సెకన్లే... – నాగుల దుర్గాభవాని, కరీం నగర్ జిల్లా, తెలంగాణ (ప్రశంసా పత్రం)

### యువతరం విభాగం (5వసారి పోటీ)

#### యువతరం కథా విభాగం

అంకురం–ఎం.ప్రణతి, విజయనగరం, ఆంధ్రప్రదేశ్
($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)
'సిరి'–ఎం.శర్వాణి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)
యువతరం కవిత విభాగం విజేతలు
'నిశ్శబ్దపు ఒడి' – చింతకింది శివశంకర్, అంబట్‌పల్లి గ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ
($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)
'వేకువ కళ్ల లాంతరు' – జేడీ వరలక్ష్మి, గోకవరం, తూ.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్
($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)

# సాహస యాత్రికులకు 'నాట్స్' బాసట

## పర్వతారోహణపై మార్గనిర్దేశం... భారీగా తరలివచ్చిన తెలుగు ప్రజలు

**ఐయోవా:** అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) తాజాగా ఐయోవాలో హియావత పబ్లిక్ లైబ్రరీలో 'అడ్వెంచర్స్ అన్వేల్డ్' పేరుతో ఓ అవగాహన సదస్సు నిర్వహించింది. ప్రపంచంలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించాలనుకునే సాహస యాత్రికులకు మార్గనిర్దేశం చేసేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఐయోవా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగువారు భారీగా తరలివచ్చారు. 'నాట్స్ ఐయోవా విభాగం చేపట్టిన ఈ సదస్సులో స్థానిక సాహస దంపతులు పాడి, అనిత తాము విజయవంతంగా పూర్తి చేసిన ఎవరెస్ట్ బేస్ క్యాంప్, మౌంట్ కిలిమంజారో యాత్రలకు సంబంధించిన అనుభవాలను ఈ వేదికపై పంచుకున్నారు.






పర్వతారోహణకు అవసరమైన సన్నద్ధత, ఎదురయ్యే సవాళ్లు, ఆచరణాత్మక చిట్కాలను పాడి–అనిత దంపతులు వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. సమాజానికి 'నాట్స్' అందిస్తున్న సేవలను సలహా మండలి సభ్యురాలు జ్యోతి ఆకురాతి వివరించారు. ముఖ్యంగా కష్టకాలంలో 'నాట్స్' హెల్ప్‌లైన్ ఎలా ఆదుకుంటుందో తెలిపారు. ప్రతి ఒక్కరూ 'నాట్స్' సభ్యులైతే.. నాట్స్ హెల్ప్‌లైన్ వారికి కొండంత అండగా ఉన్నట్టే అనే భరోసా ఇచ్చారు.

పర్వతారోహణపై విలువైన అవగాహన కల్పించిన వక్తలకు డాక్టర్ స్మిత కుర్రా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన స్థానిక స్పాన్సర్లను అభినందించారు. ఈ అవగాహన సదస్సు వెనుక 'నాట్స్' ఐయోవా చాప్టర్ టీం జాయింట్ కో–ఆర్డినేటర్ నవీన్ ఇంటూరి, ఐయోవా నాయకులు గిరీష్ కంచర్ల లాజిస్టిక్స్, భోజన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఐయోవా నాట్స్ సభ్యులు సింధు మన్నాడి వేదిక అలంకరణ బాధ్యతలు నిర్వహించారు.

ఈ కార్యక్రమ విజయానికి తోడ్పడిన పారడైజ్ ఇండియన్ రెస్టారెంట్ అధినేత కృష్ణ మంగళమూరి, డల్లాస్ డేటా సైన్స్ అధినేత వంశీ నెల్లుట్ల... వేదికను అందించిన హియావత పబ్లిక్ లైబ్రరీ యాజమాన్యానికి నాట్స్ ఐయోవా విభాగం కృతజ్ఞతలు తెలిపింది. ఈ అవగాహన సదస్సు అందించిన సమాచారం, స్ఫూర్తితో చాలా మంది తెలుగువారు తమ సాహస యాత్రలను ప్రణాళిక చేసుకునేందుకు ఆసక్తి కనబరిచారు. తెలుగువారి కోసం ఇంత చక్కటి అవగాహన సదస్సు నిర్వహించిన ఐయోవా 'నాట్స్' విభాగాన్ని 'నాట్స్' ఛైర్మన్ కిషోర్ కంచర్ల, 'నాట్స్' అధ్యక్షుడు శ్రీహరి మందాడి ప్రత్యేకంగా అభినందించారు.






# గల్ఫ్ ప్రవాసాంధ్రులకు అండగా నిలుస్తాం

## గుడ్‌విల్ అంబాసిడర్లతో జూమ్ కాన్ఫరెన్స్

**అమరావతి (చైతన్యరథం):** గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజల తాజా పరిస్థితులపై ఎన్‌ఆర్‌ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్, ఏపీఎన్‌ఆర్‌టీ ఆధ్వర్యంలో బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇజ్రాయిల్–ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్‌లో నెలకొన్న ఉద్రిక్తతలు, ఆ ప్రాంతంలో నివసిస్తున్న తెలుగు ప్రజల భద్రత, ప్రస్తుత పరిస్థితుల ప్రభావం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, ప్రయాణ పరిమితులు వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఏపీఎన్‌ఆర్‌టీఎస్ ద్వారా గల్ఫ్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని గల్ఫ్ కౌన్సిల్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ తెలిపారు. తెలుగు ప్రజలు అపోహలకు లోనవకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించారు. తెలుగు ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు సమన్వయంతో




చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

గల్ఫ్ దేశాల్లో ప్రస్తుత పరిస్థితులు, వాటి ప్రభావం, విమాన సర్వీసులు/ప్రయాణ పరిమితులపై తాజా సమాచారం, గల్ఫ్ ప్రాంతం నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిశీలన వంటి అంశాలపై చర్చించారు. గల్ఫ్ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అవసరమైనచోట్ల సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని నిర్ణయించారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, తప్పుదారి పట్టించే సమాచారాన్ని నివారించేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే అవసరమైన సహాయం అందించాలని నిర్ణయించారు.

జూమ్ సమావేశంలో ఏపీఎన్‌ఆర్‌టీఎస్ డైరెక్టర్ (సర్వీసెస్) నాగేంద్రబాబు అక్కిలితో పాటు ఖాలిద్ సైఫుల్లా, సారథి నాయుడు, కొగంటి శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, మహేశ్వర్ రెడ్డి, జానిపై బాషా, జాకీర్, రాజశేఖర్, ముజాహిమ్మల్, రంజిత్, రఘునాథ్‌బాబు, సుధాకర్‌రావు, హరిబాబు తక్కెలపాటి, సురేష్, దివాకర్, రషీదా, ముస్తాక్ ఖాన్, తులసికుమార్ ముక్కు, రాజా రవికిరణ్, కిషోర్, సున్నీల్, బాలకృష్ణ, మోహన్, సతీష్‌శెట్టి, సత్య శ్రీధర్, సత్య మలిరెడ్డి, రవి పొనుగుమాటి, విక్రం, కవీంద్ర తదితరులు పాల్గొన్నారు. గల్ఫ్ దేశాల్లోని ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కమిటీ సభ్యులు, ఏపీఎన్‌ఆర్‌టీఎస్ గుడ్‌విల్ అంబాసిడర్లు పాల్గొన్నారు.



# హ్యాపీ బర్త్ డే విజయ్

**అమరావతి:** లండన్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ యువనేత అడుసుమిల్లి విజయ్... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ తన పుట్టిన రోజు అని తెలుపగా, చంద్రబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. లండన్‌లోని విజయ్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## రాజ్యసభలో మాజీ ప్రధాని దేవగౌడపై

# ఖర్గే ఛలోక్తులు, ప్రధాని మోదీ చిరునవ్వులు



రాజ్యసభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. అనేక అంశాలపై అధికార, విపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ జరిగే సభలో నేడు ఆహ్లాదకర వాతావరణం కనిపించింది. జేడీఎస్ అధినేత దేవెగౌడ సహా పలువురి సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వీడ్కోలు ప్రసంగం చేశారు. ఈ క్రమంలో మాజీ ప్రధాని దేవెగౌడను ఉద్దేశిస్తూ, 'ప్రేమ, పెళ్లి' పదాలను ఉపయోగించడంతో సభలో నవ్వులు విరిశాయి. ఖర్గే మాటలతో ప్రధాని మోదీ కూడా నవ్వులు చిందించారు. "దేవెగౌడతో 54ఏళ్లుగా పరిచయం. వారితో కలిసి పనిచేశాను, కానీ, ఏం జరిగిందో తెలియదు కానీ, మాతో కలిసి పనిచేసి.. చివరకు కేంద్రంలోని అధికార పార్టీతో చేతులు కలిపారు" అని ఖర్గే పేర్కొన్నారు. ఈ క్రమంలో తమతో డేటింగ్ చేసి వారిని 'పెళ్లి' చేసుకున్నారనే పదాలు వాడడంతో సభలు నవ్వులు విరిశాయి. 1900 లోక్‌సభ ఎన్నికల తర్వాత యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడింది. దేవెగౌడ కొంతకాలం ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆ కూటమికి కాంగ్రెస్ బయట నుంచి మద్దతు ఇచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలోనూ జేడీఎస్, కాంగ్రెస్‌లు కలిసి పోటీచేశాయి. ఆ తర్వాత ఎన్డీయేతో పొత్తు పెట్టుకున్న జేడీఎస్ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతోంది. ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయాల్లో పూర్తి విరామం ఉండదు..**

ఏప్రిల్, జూలై మధ్యకాలంలో 50 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సభలో ప్రసంగిస్తూ.. వారి సేవలను కొనియాడారు. పార్లమెంట్ను ఓపెన్ యూనివర్సిటీగా అభివర్ణించిన మోదీ రాజకీయాల్లో పూర్తి విరామం అనేది ఉండదన్నారు. సభలో లేనప్పటికీ సామాజిక జీవితంలో చురుకుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారు తమ సగం జీవితం పార్లమెంటరీ కార్యకలాపాల్లో గడిపారని ప్రశంసించారు.



# నివాసభవనాల్లో అగ్నిప్రమాదాలు

## పిల్లలు, మహిళల సహా 17మంది మృతి

ఢిల్లీ, ఇండోర్‌లోని పలు నివాస భవనాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించడంతో 17మంది మృతి చెందారు. ఢిల్లీలోని పాలం ప్రాంతంలోని ఓ బహుళ అంతస్తుల భవనంలో బుధవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో పిల్లలతో సహా ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిదిమంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. మంటల నుంచి తప్పించుకోవడానికి భవనం పైనుంచి దూకిన ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. మరో ఘటనలో ఇండోర్ లోని ఓ నివాస భవనం బయట ఉన్న ఎలక్ట్రిక్ వాహనం ఛార్టింగ్ పాయింట్ పేలిపోయి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పిల్లలు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మరో ముగ్గురు వ్యక్తులను మంటల నుంచి కాపాడి ఆస్పత్రికి తరలించామన్నారు.

కారు ఛార్జ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు స్థానికులు పేర్కొన్నారు. మంటలు భవనంలోకి వ్యాపించడంతో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ కూడా పేలినట్లు అధికారులు తెలిపారు. దీంతో మంటలు మరింత తీవ్రమయ్యాయన్నారు. ఈవీ ఛార్జింగ్ పాయింట్ పేలడానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

# అందుబాటులోకి ఎల్పీజీ గ్యాస్ పేటీఎం




పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో గ్యాస్ కొరత భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో హరియాణా గురుగ్రామ్‌లో ఉన్న ఎల్పీజీ గ్యాస్ పేటీఎం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గతేడాది పైలట్ ప్రాజెక్టులో భాగంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఏఐ ఆధారిత గ్యాస్ సిలిండర్ స్మార్ట్ వెండింగ్ మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏటీఎం మాదిరిగా ఇది పని చేస్తుంది. దీంతో సిలిండర్ల కోసం ఎక్కువ రోజులు ఎదురు చూడడం, గంటలపాటు క్యూలో నిల్చోవడం ఉండదు. కేవలం 23 నిమిషాల్లోనే సిలిండర్ తీసుకోవచ్చు. సాధారణంగా నివాసాల్లో ఉపయోగించే లోహంతో చేసిన సిలిండర్లతో పోలిస్తే ఈ ఏటీఎంలలో లభ్యమయ్యే సిలిండర్లు తేలికగా ఉంటాయి. సాధారణ సిలిండర్లు అందులోని గ్యాస్ కలిపి మొత్తం 31కిలోల బరువు ఉంటాయి. అయితే ఫైబర్తో తయారు చేసిన ఈ సిలిండర్లు గ్యాస్ కలిపి కేవలం 15కిలోల బరువు మాత్రమే ఉంటాయి. వీటిని తీసుకువెళ్లడం కూడా సులువు. భారత్ గ్యాస్ కాంపోజిట్ సిలిండర్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. వినియోగదారులు నమోదిత మొబైల్ నెంబర్ గ్యాస్ సిలిండర్ స్మార్ట్ వెండింగ్ మిషన్లో లాగిన్ అవ్వాలి. నమోదిత ఫోన్ నంబర్ కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి, ధ్రువీకరించాలి. లి అనంతరం వచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, యూపీఐ, డెబిట్ కార్డు ద్వారా డబ్బులు చెల్లించాలి. చెల్లింపు పూర్తైన వెంటనే గ్యాస్ సిలిండర్ ఏటీఎం డోర్లో నుంచి బయటకు వస్తుంది. మనం తీసుకువచ్చిన ఖాళీ సిలిండరును మెషిన్‌పైన ఉంచగానే అది లోపలికి వెళ్తు్ంది. ఇందులో ఒకేసారి 10 సిలిండర్లను నిల్వ చేసే సామర్థ్యం ఉంటుంది. నిల్వ తగ్గినప్పుడు గ్యాస్ ఏజెన్సీకి ఆటోమెటిక్గా మెసేజ్ వెళుతుంది. మెసేజ్ అందుకున్న వెంటనే సిబ్బంది ఏటీఎంలో సిలిండర్లను ఏర్పాటు చేస్తారు. వినియోగదారులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన సేవలను అందించడమే లక్ష్యంగా ఈ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు బీపీసీఎల్ వెల్లడించింది. ఇది విజయవంతమైతే దేశవ్యాప్తంగా ఈ గ్యాస్ ఏటీఎంలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపింది.

# విద్యుత్ రైళ్లతో రూ. 6 వేలకోట్ల ఆదాయం

## రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



రైళ్లను నడపడానికి డీజిల్ బదులు విద్యుత్తును వాడుతుండటం ద్వారా రూ.6

వేల కోట్లు ఆదా అయ్యాయని, డీజిల్ ఇంజన్లు క్రమేపీ కనుమరుగు అవుతాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం లోక్సభలో వెల్లడించారు. తమ శాఖకుఅనుబంధ పద్దులపై చర్చకు ఆయన సమాధానమిచ్చారు. ప్రపంచంలో రెండోఅతిపెద్ద సరకు రవాణాదారుగా భారతీయ రైల్వే నిలిచిందని చెప్పారు. మోదీసర్కారు వచ్చాక 35 వేల కి.మీ. రైలుమార్గాలు కొత్తగా నిర్మించింది. 27 వేల కి.మీ.మార్గాలు విద్యుదీకరించింది. సిబ్బంది జీతాల తర్వాత ఇంధనం రెండో అతిపెద్దవ్యయం రైల్వేబడ్జె సాధారణ బడ్జెట్లో కలపడం వల్ల మా శాఖకు నిధులకేటాయింపు పెరిగింది. ఏడాది పొడవునా కొత్త రైళ్లు, నూతన ప్రాజెక్టులు వస్తున్నాయి. రైల్వే ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది" అని వైష్ణవ్ వివరించారు. అధునాతన రైళ్లపైనే దృష్టినిలిపి పేదలు ప్రయాణించేవాటిని విస్మరిస్తున్నారని విపక్షసభ్యులు చేసిన విమర్శల్ని తోసిపుచ్చారు. రైళ్లలో 70శాతం జనరల్ కోట్లే ఉన్నాయని చెప్పారు. భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఆ రంగంపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నామని తెలిపారు.



# అమెరికా కిరాయి సైనికుడు అరెస్టు

## భారత్‌లోని నిషేధిత సంస్థలతో సంబంధాలు, ఎన్ఐఏ కేసు నమోదు

అమెరికా కిరాయి సైనికుడు మాథ్యూ వాకె భారత్‌లో అరెస్టయ్యాడు. 6గురు ఉక్రెయిన్ జాతీయులు ప్రస్తుతం జాతీయ దర్యాప్తు సంస్థ అదుపులో ఉన్నారు. వీరు పర్యటక వీసాపై దేశంలోకి ప్రవేశించి, భారత్ వ్యతిరేక సంస్థలతో పనిచేస్తున్నారని ఎన్ఐఏ వెల్లడించింది. మాథ్యూది అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రం. తానొక అంతర్జాతీయ వ్యాపారవేత్త, సైనికుడు, వార్ కరస్పాండెంట్, కాలమిస్ట్ అని తన వెబ్‌సైట్లో పేర్కొన్నాడు. ది బాల్టిమోర్ ఎగ్జామినర్ మీడియా సంస్థకు వార్ కరస్పాండెంట్ (యుద్ధవార్తలను కవర్ చేసే జర్నలిస్ట్)గా పనిచేసినప్పుడు.. ఇరాక్లో అమెరికా దళాలతో కలిసి ఉన్నాడు. తాను లిబియా విప్లవంలో పాల్గొన్నానని, అప్పుడు పట్టుబడి జైలు శిక్ష అనుభవించానని చెప్తుంటాడు. ఒక మిలిటరీ కాంట్రాక్ట్ కంపెనీ సన్స్ ఆఫ్ లిబర్టీ ఇంటర్నేషనల్‌ని స్థాపించాడు. "ఉగ్రవాదం, అణచివేత పాలనకు వ్యతిరేకంగా పోరాతున్నవారికి ఉచిత భద్రత, శిక్షణ అందించే లాభాపేక్ష లేని సంస్థ" అని పేర్కొన్నాడు. డ్రోన్ వార్ఫేర్ ట్రైనింగ్, అక్రమంగా సరిహద్దు దాటడానికి ప్రయత్నించడం, ఈశాన్య భారత్‌కు సమీపంలో చురుగ్గా ఉన్న సాయుధ గ్రూపులతో సంబంధాల కింద ఎన్ఐఏ అతడిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద కేసు నమోదు చేసింది. ఉగ్రవాద చర్యలకు ప్రేరేపించడం, కుట్రపన్నడం వంటి అభియోగాలు నమోదైనట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. "నిందితులు వేర్వేరు తేదీల్లో సరైన పత్రాలు లేకుండానే భారత్‌లోని మిజోరం రాష్ట్రానికి చేరుకున్నారు. అక్కడి నుంచి మయన్మార్లోని సైనిక పాలనకు వ్యతిరేకంగా పోరాదుతోన్న గ్రూపులకు డ్రోన్ వార్ఫేర్ ట్రైనింగ్ ఇవ్వాలన్నది వీరి లక్ష్యం" అని ఎన్ఐఏ వర్గాలు వెల్లడించాయి. అలాగే డ్రోన్ల కన్సైన్మెంట్ ఒకటి ఐరోపా నుంచి మయన్మార్కు భారత్ మీదుగా వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. అది కూడా మయన్మార్లోని తిరుగుబాటు గ్రూప్ కోసమేనని అనుమానిస్తున్నారు. మయన్మార్లో చురుగ్గా ఉన్న గ్రూప్‌నకు భారత్లో నిషేధం ఎదుర్కొంటున్న సంస్థలతో సంబంధాలున్నాయని భావిస్తున్నారు,

# ఇరాన్ కోలుకోవడానికి పదేళ్లు పడుతుంది: ట్రంప్



ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా చేస్తున్న సంయుక్త దాడులు ఉధృతమయ్యాయి. ఈ దాడుల కారణంగా టెహ్రాన్ భారీగా నష్ట పోయింది. ఓవైపు కీలక నేతలు వరుసగా ప్రాణాలు కోల్పోతుండ గా... మరోవైపు అణు స్థావరాలు, జనావాసాలు పూర్తిగా దెబ్బ తింటున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై కొనసాగుతున్న తమ సైనిక చర్యలు చాలా బాగా సాగుతున్నాయని, వాటివల్ల కలిగిన నష్టాన్ని పునర్నిర్మించడానికి ఇరాన్‌కు కనీసం ఒక పదేళ్లు పట్టవచ్చని ట్రంప్ అభిప్రాయపడ్డారు. 'ఇరాన్‌పై యుద్ధం చాలా బాగా సాగు తోంది. వారి(ఇరాన్) వద్ద అణ్వాయుధాలు ఉండనివ్వకూడదు. భవిష్యత్‌లో వారి నుంచి ఎవరికీ అణుముప్పు రాకూడదనేదే మా లక్ష్యం. మరో రెండు వారాల పాటు ఈ యుద్ధం కొనసాగే అవకాశం ఉంది. మేము ముందస్తు దాడులు ప్రారంభించకపోయి ఉంటే ఇరాన్ ఈ పాటికి పలు అణ్వాయుధాలను అభివృద్ధి చేసేది' అని ట్రంప్ తెలిపారు. 'ఇరాన్‌పై దాడులు ఇంకా ముగియలేదు. ఆ దేశానికి శాశ్వత నష్టం కలిగించడానికి మేము మరిన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పుడే యుద్ధాన్ని ఆపేసినా ఆ దేశాన్ని పునర్నిర్మించుకోవడానికి అక్కడి పాలకులకు 10 ఏళ్ల సమయం పడుతుంది. కానీ మరే ఇరాన్ అధ్యక్షుడు ఇలాంటి సాహసం చేసేందుకు ధైర్యం చేయకుండా..అలానే మళ్లీ కోలుకోలేని విధంగా అక్కడి నేతలకు నష్టం కలిగించాలన్నదే మా ఉద్దేశమని ట్రంప్ వెల్లడించారు. ఇదే సమయంలో హర్మ్యూజ్ జలసంధికి యుద్ధ నౌకలను పంపడానికి నాటోతో పాటు మిత్రదేశాలు నిరాకరించడంపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయం లో నాటో తెలివితక్కువగా ప్రవర్తిస్తోందన్నారు. హర్మ్యూజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరం ఉన్నప్పటికీ తమ మిత్ర దేశాలు ముందుకురావట్లేదన్నారు. అయినప్పటికీ తాము వెనక్కి తగ్గే ప్రసక్తి లేదన్నారు.

# ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి



### ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

టెల్ అవీవ్: ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం కొత్త మలుపులు తిరుగుతోంది. బుధవారం తెల్లవారు జామున ఇరాన్ ప్రయోగించిన భారీ బాలిస్టిక్ క్షిపణుల దాడిలో సెంట్రల్ ఇజ్రాయెల్‌లో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని ఇజ్రాయెల్ రక్షణ దళాలు, అత్యవసర సేవా విభాగం ధృవీకరించాయి. ఇజ్రాయెల్ కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున ఇరాన్ క్షిపణుల వర్షం కురిపిం చింది. క్షిపణి శకలాలు పడటం వల్ల బెని బ్రాక్ ప్రాంతంలో పలువురికి గాయాలయ్యాయి. క్షిపణి శకలాలు ఎక్కడైనా కనిపిస్తే వాటిని ముట్టుకోవద్దని, వెంటనే భద్రతా దళాలకు సమాచారం ఇవ్వాలని ఇజ్రాయెల్ అధికారులు తమ పౌరులను కోరారు. ఇరాన్ ఉన్నత స్థాయి భద్రతా అధికారి అలీ లారిజానీని ఇజ్రాయెల్ మంగళవారం హతమార్చిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగానే ఈ 'క్లస్టర్ వార్‌హెడ్' క్షిపణులను ప్రయోగించినట్లు ఇరాన్ రివల్యూష నరీ గార్డ్స్ ప్రకటించింది. క్షిపణి రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసే లక్ష్యంతో ఈ దాడులు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఇలా ఉండగా, పశ్చిమాసియా యుద్ధంలో 18వ రోజైన మంగళవారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి అలీ లారిజానీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ అనుబంధ బసీజ్ మిలీషియా అధిపతి జనరల్ గులాం రెజా సొల్మనీ తాము జరిపిన దాడుల్లో మృతి చెందినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. క్షిపణి దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ హోమ్ ఫ్రంట్ కమాండ్ ప్రజలను అప్రమత్తం చేసింది. సైరన్లు మోగగానే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరించింది. ఇరాన్ ప్రయోగిం చిన అనేక క్షిపణులను ఇజ్రాయెల్ రక్షణ దళాలు గాలిలోనే అడ్డుకున్నట్టు తెలిపింది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి సమీపం లోని ఇరాన్ క్షిపణి కేంద్రాలపై అమెరికా బలగాలు 5,000 పౌండ్ల బంకర్ బస్టర్ బాంబులతో దాడులు నిర్వహించినట్లు యుఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.

## ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి మృతి



టెహ్రాన్: సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతిచెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారం ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరి నైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు తెలిపారు. అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒకరోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికారులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 టార్గెట్లను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తోసిపుచ్చారు. శాంతి కి ఇది సమయం కాదని, ఓటమిని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని చెప్పారు.



## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్

ఇరాన్, ఇజ్రాయెల్ – అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ దేశాల పరస్పర దాడులతో గల్ఫ్ ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మరోవైపు ఇరుదేశాలు పరస్పర హెచ్చరికలు సైతం చేసుకుంటున్నాయి. తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ ఎక్కడ ఉన్నా వెంబడించి అంతం చేస్తామని ఇజ్రాయెల్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. తమ దేశానికి ముప్పుగా ఉన్నవారు ఎప్పుడూ తమ టార్గెట్‌లోనే ఉంటారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ స్పష్టం చేసింది. అయితే ప్రస్తుతం ఖమేనీ ఎక్కడున్నారనే సమాచారం తమ వద్ద లేదని ఐడీఎఫ్ ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ సమాధానం ఇచ్చారు. అంతర్జాతీయ మీడియాతో ఐడీఎఫ్ అధికారి డెఫ్రిన్ మాట్లాడుతూ ఖమేని ఎక్కడ ఉన్నారు అనే దానిపై మాకు ప్రస్తుతం సమాచారం లేదు. కానీ మా దేశానికి ప్రమాదకరమైన వారిని నిర్మూలించడం మాత్రం ఆపం. మాకు వ్యతిరేకంగా పనిచేసే వారు మా నుంచి తప్పించు కోలేరు. వారు ఎక్కడదాక్కున్నా వెంబడించి.. అంతం చేస్తాం. అయితే ఎప్పుడు, ఎక్కడ అనేది మేము ఇప్పుడే కచ్చితంగా చెప్పలేకపోవచ్చు. కానీ, మా టార్గెట్ మాత్రం మిస్ కాదు' అని అన్నారు. మరోవైపు, దాడుల్లో గాయపడిన ఖమేనీని చికిత్స కోసం రష్యాకు తరలించినట్లు వచ్చిన వార్తలను టెహ్రాన్ ఖండిం చింది. ఇరాన్ నేతలకు పారిపోవాల్సిన, షెల్టర్లలో దాక్కోవాల్సిన అవసరం లేదని, వారు ప్రజల మధ్యే ఉంటారని రష్యాలో ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు.

## అక్రమ వలసదారులకు అమెరికా ఆఫర్..

### దేశం నుంచి వెళ్లిపోతే రూ.2.4 లక్షలు

అక్రమ వలసదారులకు అమెరికా బంపరాఫర్ ప్రకటించిం ది. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా వారి స్వదేశాలకు వెళ్లిపోవడానికి సిద్ధమైతే వారికి 2600 డాలర్లు (రూ.2,40,339) ఎగ్జిట్ బోనస్ అందించను న్నట్టు ప్రకటించింది. ఈ బోనస్‌తో పాటు స్వదేశాలకు విమానం లో ఉచితంగా పంపించడానికి ఏర్పాట్లు కూడా చేస్తామని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. తాము స్వదేశానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని 'సీబీపీ హోమ్' యాప్ ద్వారా తెలియజేసే వారి పేర్లను, బలవంతంగా స్వదేశాలకు తరలించాల్సిన వారి జాబితా నుంచి తొలగిస్తామని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపడానికి జనవరి 2025 నుంచి అమెరికా చర్యలు ప్రారంభించినట్టు తెలిపింది. అందుకోసం తాము పలు ఆఫర్లు కూడా అక్రమ వలసదారులకు ఇస్తున్నట్టు తెలిపింది. గత జనవరి నుంచి ఇప్పటివరకు 22 లక్షల మందికి పైగా వలసదారులు అమెరికా ను వీడి స్వదేశాలకు వెళ్లినట్టు హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం తెలిపింది. స్వదేశాలకు స్వచ్ఛందంగా తిరిగి వెళ్లడమే, అక్రమ వలసదారుల ముందున్న సురక్షితమైన, చవకైన మార్గమని సూచించింది. అలా చేస్తే అరెస్ట్ కాకుండా తప్పించుకోవచ్చని తెలిపింది.



# హర్మ్యూజ్ జలసంధి సమీపంలో అమెరికా భీకర దాడులు



అమెరికా: పశ్చిమాసియాలో యుద్ధం ముదురుతోంది. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధి వద్ద పట్టు సాధించేందుకు అమెరికా సరికొత్త యుద్ధ తంత్రాన్ని అమలుచేస్తోంది. ఇరాన్ ఆధీనంలో ఉన్న వ్యూహాత్మక భూగర్భ క్షిపణి స్థావరాలే లక్ష్యంగా అగ్రరాజ్యం 'బంకర్ బస్టర్' బాంబులతో విరుచుకుపడింది. అంతర్జాతీయ నౌకాయానానికి ముప్పుగా మారిన ఇరాన్ యాంటీ-షిప్ క్రూయిజ్ క్షిపణులను అడ్డుకునేం దుకు ఈ దాడులు చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ అధికారికంగా ప్రకటించింది. ఈ దాడిలో దాదాపు 2,200 కిలోల బరువున్న అత్యంత శక్తిమంతమైన బంకర్ బస్టర్ బాంబులను అమెరికా ప్రయోగించింది.

### ట్రంప్ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే..

హర్మ్యూజ్ జలసంధికి యుద్ధ నౌకలను పంపే విషయంలో నాటో, ఇతర మిత్రదేశాలు వెనకడుగు వేశాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల వ్యవధిలోనే ఈ దాడులు జరగడం గమనార్హం. మిత్రదేశాల సహకారం లేకపోయినా, ఒంటరిగానే ఇరాన్‌ను ఎదుర్కొంటామనే సంకేతాన్ని అమెరికా ఈ చర్యతో పంపింది. సాధారణ బాంబులు భూ ఉపరితలంపై మాత్రమే ప్రభావం చూపుతాయి. కానీ, బంకర్ బస్టర్లు భూమిలోకి లోతుగా చొచ్చుకుపోయి అక్కడున్న కాంక్రీట్ కట్టడాలను, భూగర్భ స్థావరాలను ధ్వంసం చేస్తాయి. 2022 గణాంకాల ప్రకారం ఒక్కో బాంబు తయారీకి దాదాపు 2.88 లక్షల డాలర్లు (సుమారు రూ. 2.6 కోట్లు) ఖర్చవుతుంది. గతేడాది ఇరాన్ అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు అమెరికా ఏకంగా 13,600 కిలోల భారీ బాంబులను ఉపయోగించింది. ఈ దాడుల నేపథ్యంలో హర్మ్యూజ్ జలసంధి గుండా జరిగే చమురు సరఫరాకు ఆటంకం కలిగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఉద్రిక్తతలతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతు న్నాయి. ఇరాన్ దీనిపై ఎలా స్పందిస్తుందనేది ఇప్పుడు ప్రపంచ దేశాల్లో ఉత్కంఠ రేపుతోంది.




# అగ్రస్థానంలోనే స్మృతి మంధాన

మహిళల జట్టు వన్డే ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన 790 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ ఓ స్థానాన్ని మెరుగుపరుచుకుని 652 పాయింట్లతో ఏడో స్థానానికి ఎగబాకింది. మరో స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 635 పాయింట్లతో 12వ స్థానంలోనే ఉంది. తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్ జాబితాలో టాప్ 6 బ్యాటర్ల స్థానాల్లో ఎలాంటి మార్పు లేదు. స్మృతి తర్వాతి స్థానంలో సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్(782), ఆసీస్ వికెట్ కీపర్ బెత్ మూనీ(749), ఆసీస్ బ్యాటర్ ఆష్లీ గార్డ్‌నర్(724), ఇంగ్లండ్ ప్లేయర్ నాట్‌సీవర్ బ్రంట్(714), ఆసీస్ బ్యాటర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్(674) పాయింట్లతో కొనసాగుతున్నారు. బౌలింగ్ విభాగంలో ఆసీస్ బౌలర్ అలానా కింగ్ 775 పాయింట్లతో అగ్ర స్థానాన్ని పదిలపర్చుకున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో సోఫీ ఎకిల్‌స్టన్ (747), ఆష్లీ గార్డ్‌నర్(713) ఉన్నారు. టీమిండియా స్టార్ దీప్తి శర్మ 614 పాయింట్లతో పదో స్థానంలో కొనసాగుతోంది.

**టీ20 ఫార్మాట్‌లో..**

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ బ్యాటింగ్ జాబితాలో ఆసీస్ వికెట్ కీపర్ బెత్ మూనీ 787 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆ తర్వాతి స్థానంలో టీమిండియా స్టార్ స్మృతి మంధాన (770), హెలీ మ్యాథ్యూస్(765) తమ స్థానాలను పదిలపర్చుకున్నారు. బౌలింగ్ విభాగంలో టాప్ 8 స్థానాలు పదిలంగా ఉన్నాయి. అగ్రస్థానంలో పాక్ పేసర్ సాదియా ఇక్బాల్(743) ఉంది. కాగా టీమిండియా బౌలర్ అరుంధతీరెడ్డి 697 పాయింట్లతో పదో స్థానానికి ఎగబాకింది.

# రెజ్లర్ అంతిమ్‌కు ఝలక్

## మీనాక్షికి 'ఆసియా' బెర్త్

న్యూఢిల్లీ: స్టార్ రెజ్లర్ అంతిమ్ పంఘల్‌కు అనూహ్య ఓటమి ఎదురైంది. మంగళవారం జరిగిన 53 కిలోల విభాగం ట్రయల్స్‌లో మీనాక్షి గోయత్ 6-2 తేడాతో అంతిమ్‌కు షాక్ ఇచ్చింది. దీంతో వచ్చే నెల 6 నుంచి 11 వరకు కిర్గిస్థాన్‌లో జరిగే ఆసియా చాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత మహిళల జట్టులో తను చోటు దక్కించుకుంది. గతంలో జరిగిన మూడు ట్రయల్స్ లోనూ వరల్డ్ చాంపియన్‌షిప్ మెడలిస్ట్ అయిన అంతిమ్ చేతిలో ఓడిన మీనాక్షి ఈసారి మాత్రం చక్కటి డిఫెన్స్‌తో ఆకట్టుకుంది. మరోవైపు 50 కిలోల విభాగంలో నీలమ్ బెర్త్ సాధించింది.




# క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద నో బాల్..

## స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డ అక్తర్!

పాకిస్థాన్ స్టార్ పేసర్ అసద్ అక్తర్ వేసిన ఓ ఓవర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పాక్‌తో దేశవాళీ టీ20 క్రికెట్ పోటీల సందర్భంగా మార్చి 14న కరాచీ బ్లూస్, లాహోర్ బ్లూస్ జట్ల మధ్య పెషావర్‌లోని ఇమ్రాన్ ఖాన్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరిగింది. పాక్ పేసర్ అసద్ అక్తర్ క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద నో బాల్ వేశాడు! దీంతో అతడు స్పాట్ ఫిక్సింగ్‌కు ఏమైనా పాల్పడ్డాడా? అంటూ సోషల్ మీడియాలో అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ మ్యాచ్‌లో కరాచీ బ్లూస్ తరపున ఆడిన అసద్ అక్తర్ తన బౌలింగ్‌లో భాగంగా పెద్ద నో బాల్ వేశాడు. క్రీజు లైన్ నుంచి చాలా ముందుకు వెళ్లి బంతిని సంధించాడు. అతడు ఆ ఓవర్లో 21 పరుగులిచ్చాడు. రెండు వైడ్లు, రెండు నో బాల్స్ వేశాడు. అయితే ఇది సోషల్ మీడియా లో చర్చకు దారి తీస్తోంది. అక్తర్ మరీ అంత పెద్ద నో బాల్ వేయడంతో స్పాట్ ఫిక్సింగ్ ఏమైనా జరిగిందా? అని చర్చ నడుస్తోంది. 2010లో ఇంగ్లండ్-పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పాక్ బౌలర్ మహ్మద్



ఆమిర్ స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడుతూ నో బాల్ వేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అక్తర్ వేసిన నో బాల్‌ను ఆ ఉదంతంతో పోలుస్తున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో అసద్ అక్తర్ మరీ అంత పెద్ద నో బాల్ ఎందుకు వేశాడో కారణం మాత్రం తెలియదు.. కానీ అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. ద్వితీయ స్థానానికి బంగ్లా ప్లేయర్



ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మీరాజ్ వన్డే ర్యాంకింగ్స్‌లో పురోగతి సాధించాడు. వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మెహిదీ తొమ్మిది స్థానాలు ఎగబాకి ఏడవ స్థానా నికి, వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో రెండు స్థానాలు మెరుగుపరుచుకుని రెండవ స్థానానికి చేరుకున్నాడు.

స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మీరాజ్ మూడు మ్యాచ్‌లలో కలిపి ఐదు వికెట్లు పడగొట్టాడు. ఇక పాకిస్థాన్‌పై తన తొలి శతకం సాధించిన బంగ్లాదేశ్ బ్యాటర్ తంజిద్ హసన్ కూడా 31 స్థానాలు ఎగబాకి 55వ స్థానానికి చేరుకోగా, లిట్టన్ దాస్ 10 స్థానాలు పైకి ఎగబాకి 82వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ 28, ముస్తఫిజుర్ రెహమాన్ 47వ స్థానాలకు చేరుకున్నారు. బంగ్లాతో సిరీస్‌లో ఓడిపోయినప్పటికీ, పాకిస్థాన్ బ్యాటర్ సల్మాన్ అలీ అఘా వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది స్థానాలు మెరుగుపర్చుకుని తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. అతను వన్డే ఆల్-రౌండర్లలో 10వ స్థానంలో నిలిచాడు. టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ 11 స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరుకున్నాడు. అతను టీ20ఐ ఆల్ రౌండర్ల జాబితాలో ఏడవ స్థానంలో ఉన్నాడు. లాకీ ఫెర్గూసన్ టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్ లో 51వ స్థానానికి చేరుకోగా, డెవాన్ కాన్వే బ్యాటర్లలో 70వ స్థానానికి చేరుకున్నాడు. భారత ఆటగాడు అభిషేక్ శర్మ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. వరుణ్ చక్రవర్తి కూడా టీ20 బౌలింగ్ చార్ట్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

# మెక్సికోలో అయితే ఆడతాం

## మా మ్యాచ్‌లు అమెరికాలో వద్దు - ఫిఫాను కోరిన ఇరాన్ సాకర్ సమాఖ్య



మెక్సికో సిటీ: పశ్చిమాసియాలో భీకరమైన యుద్ధం నేపథ్యంలో ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో ఇరాన్ పాల్గొంటుందా లేదా అన్నదానిపై అనిశ్చితి కొనసాగుతోంది. ఫిఫా ప్రపంచకప్ ఈ జూన్ 11 నుంచి అమెరికా, మెక్సికో, కెనడా దేశాల్లో జరగనున్న సంగతి తెలిసిందే. కాగా, వరల్డ్‌కప్ కోసం తమ దేశానికి వస్తే ఇరాన్‌కు భద్రత కల్పించలేమనీ, అందుకే ఆ జట్టు టోర్నీ నుంచి వైదొలగితే మంచిదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇదివరకే ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో అమెరికాలో ఆడాల్సిన తమ మ్యాచ్‌లను మెక్సికోకు తరలించాలని ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా)ను ఇరాన్ సాకర్ సమాఖ్య కోరుతోంది. ఇరాన్ ప్రతిపాదనపై ఫిఫా ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇటీవల భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన టీ20 ప్రపంచకప్ సందర్భంగా.. భారత్‌లో తాము ఆడలేమని, లంకకు తమ మ్యాచ్‌లు తరలించాలని బంగ్లాదేశ్ కోరిన సంగతి తెలిసిందే. ఇందుకు ఐసీసీ ఒప్పుకోకపోవడంతో చివరకు బంగ్లా క్రికెట్ జట్టు ఏకంగా టోర్నీకే దూరమైంది. ఫిఫా కప్ షెడ్యూల్ ప్రకారం గ్రూప్ దశ మ్యాచ్‌లను ఇరాన్ జట్టు జూన్ 16న న్యూజిలాండ్ తో, 21న బెల్జియంతో, 26న ఈజిప్టుతో అమెరికాలో ఆడాల్సి ఉంది. ఇప్పుడు ఇరాన్ అంశంపై బంతి ఫిఫా కోర్టులో ఉండడంతో, ప్రపంచ సమాఖ్య ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# ఐసీసీ ఈవెంట్లలో టీమిండియా సత్తా చాటుతోంది

## ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్

టీ20 ప్రపంచ కప్ 2026 విజేతగా టీమిండియా నిలిచిన సంగతి తెలిసిందే. వరుసగా రెండోసారి, ఓవరాల్‌గా మూడుసార్లు పొట్టి ప్రపంచకప్‌ను భారత జట్టు సగర్వంగా ముద్దాడి చరిత్ర సృష్టించింది. గ్రూప్ స్టేజిలో అజేయంగా నిలిచి సూపర్ 8కి చేరుకున్న టీమిండియా.. తొలి మ్యాచ్‌లోనే దక్షిణాఫ్రికాపై ఓడింది. ఇలాంటి పరిస్థితుల్లో హెడ్ కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ అమీతుమీ తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ సంజు శాంసన్‌ను బరిలోకి దింపారు. అనూహ్యంగా జట్టులోకి వచ్చిన సంజు.. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వరుసగా మూడు హాఫ్ సెంచరీలు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'



అవార్డును అందుకున్నాడు. టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయంపై ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ స్పందించాడు. 'ఇషాన్ కిషన్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందకు పంపి, సంజు శాంసన్‌తో తిరిగి ఓపెనింగ్ చేయించడం చాలా పెద్ద నిర్ణయం. అది మంచి ఫలితాలనిచ్చింది. సంజు వల్లే టీమిండియా ప్రపంచ కప్ గెలిచింది. ఒక ఆటగాడిగా, కోచ్‌గా, మాజీ కెప్టెన్‌గా నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను. ఆటగాడి భుజాలపై చేతులు వేసి.. 'చూడు మిత్రమా.. మేం నిన్ను నమ్ముతున్నాం. ఈ పాత్ర పోషించడానికి నువ్వే సరిపోతావు' అని ధైర్యం చెప్పాలి. అప్పుడు ఏ ఆట గాడైనా తన మీద తాను నమ్మకం కోల్పోడు. అయితే కేవలం టీ20 ఫార్మాట్లో మాత్రమే కాదు.. వన్డేల్లోనూ టీమిండియా అద్భుతంగా ఆడుతోంది. ముఖ్యంగా ఐసీసీ ఈవెంట్లలో సత్తా చాటుతోంది' అని రికీ పాంటింగ్ అన్నాడు.